

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్

ముస్లిం సోదరులకు పోలీస్ శాఖ తరుపున రంజాన్ శుభాకాంక్షలు

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 18, మార్చి 2026 16 పేజీలు


# గ్యాస్.. కొరత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రోజురోజుకు గ్యాస్ సమస్య తీవ్ర రూపం దాలుస్తుంది. గ్రామాల్లో, పట్టణాల్లో గ్యాస్ సమస్య వినియోగదారులను వెంటాడుతుంది. ఇంటికి వచ్చి డెలివరీ చేసే గ్యాస్ ప్రస్తుతం గోడౌన్ల వద్దకు వెళ్లిన అందని పరిస్థితి ఏర్పడింది. గంటల తరబడి క్యూలో నిలబడ్డప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. గ్యాస్ కార్డులపై బుక్ చేసుకుంటే తప్ప గ్యాస్ ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాల నడుమ నడుస్తున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ పై ప్రభావం చూపింది. బ్లాక్ లో గ్యాస్ క్రయవిక్రయాలు జరగకుండా పోలీస్ శాఖ, సివిల్ సప్లై అధికారులు గట్టి నిఘా ఉంచారు. ఇప్పటికే పలుచోట్ల బ్లాక్లో అమ్ముతున్న గ్యాస్ సిలిండర్లను పట్టుకొని కేసులు కూడా నమోదు చేశారు. దీంతో బ్లాక్ లో కూడా గ్యాస్ క్రయవిక్రయాలు నిలిచిపోయాయి.





- హోటల్స్ మూసివేత
- ఉపాధి కోల్పోతున్న వైనం
- నిలిచిన గ్యాస్ డోర్ డెలివరీ
- గ్యాస్ గోడౌన్స్ వద్ద బారులు తీరుతున్న జనం
- గ్యాస్ కొరత లేదంటున్న ప్రభుత్వం
- రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తున్న గ్యాస్ సమస్య



2లో..

గ్యాస్ ఆఫీసులకు వెళ్తే బుక్ చేసుకుంటే ఒక సిలిండర్ మాత్రమే అందజేస్తున్నారు. పట్టణాలు, గ్రామాలలో గ్యాస్ పొందాలంటే బుక్ చేసుకునేందుకు 25 నుండి 45 రోజుల వ్యవధి ఉండాలని గ్యాస్ దుకాణాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. దీంతో మరింత సమస్య ఏర్పడింది. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హోటల్స్ ఒక్కటొక్కటిగా మూతపడుతున్నాయి. వాణిజ్యానికి సంబంధించి గ్యాస్ ధర పెద్ద మొత్తంలో పెంచడం, గ్యాస్ కొరత





2లో..

# ఆగిన.. వేతనాలు

- మరో 13 రోజుల్లో ముగుస్తున్న ఆర్థిక సంవత్సరం
- బకాయిల విడుదలకు చొరవ చూపని ప్రభుత్వం
- అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఈజీఎస్ సిబ్బంది
- 21 నెలలుగా నిలిచిన అడ్మినిస్ట్రేషన్ బిల్లులు
- పనిచేసినా పారితోషికం లేక అప్పుల ఊబిలో ఈజీఎస్ సిబ్బంది
- ముగియబోతున్న ఆర్థిక సంవత్సరం..
- బకాయిల విడుదలపై ఇంకా మౌనం

## చేతికి దక్కని శ్రమ ఫలితం

యాదాద్రి భువనగిరి, జిల్లా బ్యూరో:

గ్రామీణాభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనుల అమలు, కార్మికుల నమోదు, పనుల పర్యవేక్షణ, ఆన్‌లైన్ డేటా అప్‌లోడ్ వంటి బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈజీఎస్ సిబ్బందికి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ బిల్లులు గత 21 నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది.ప్రస్తుతం జిల్లాలోని పలు



2లో..

# బత్తాయి మార్కెట్‌ను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ ప్రభాతవార్త మార్చి 17

రానున్న బత్తాయి సీజన్ కు ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని ఉద్యాన .మార్కెటింగ్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం అయన తన చాంబర్ లో బత్తాయి మార్కెట్ పై ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో బత్తాయి పంట, బత్తాయి వెరైటీలు,

## గ్యాస్ కొరత...

### మొదటి పేజీ తరువాయి..

ఏర్పడడం తదితర కారణాలతో హోటల్స్ నడపలేక పోతున్నారు. దీంతో మూత వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రోజుకు కొన్ని అల్పాహారం హోటల్స్ మూతపడుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యము హోటల్స్ నుండి అల్పాహారము తెచ్చుకునేవారు సమస్యలతో సతమతమవు తున్నారు. అంతేకాకుండా హోటల్స్ లో పనిచేస్తున్న ఎంతోమంది ఉపాధి కోల్పోయారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెక్కాడితే కానీ డొక్కాడని వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. గృహ అవసరాలకు కొంత మేరకు గ్యాస్ సమస్య తగ్గినప్పటికీ వాణిజ్యానికి సంబంధించి గ్యాస్ సమస్య తీవ్రమైంది. సూర్యాపేట జిల్లాలో 29 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. డొమెస్టిక్, వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు సుమారు 5 లక్షల వరకు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 31 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా 6 లక్షల పైచిలుకు గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 20 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా గృహ, వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు మూడు లక్షల వరకు ఉన్నాయి. ప్రతి సంవత్సరం గ్యాస్ కనెక్షన్లు వివిధ పథకాల కింద అందజేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కనెక్షన్స్ పెంచుతూ పోతుండడంతో గ్యాస్ వినియోగం పెరిగింది. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1100 వరకు హోటల్స్ ఉన్నాయి. ఒక్కటొక్కటిగా మూతపడుతుండడంతో ఎంతోమంది ఉపాధి కోల్పోతున్నారు. గ్యాస్ కొరతతో హోటల్స్, అల్పాహారశాలలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, టీ స్టాల్స్ మూతపడుతున్నాయి. ప్రస్తుతం సిలిండర్ ధర రూ. 975 ఉండగా బ్లాక్లో పలుచోట్ల అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే అధికారులు గట్టి నిగా ఉంచి బ్లాక్లో సిలిండర్ల క్రయవిక్రయాలు జరగకుండా చూస్తున్నారు. గ్యాస్ కొరతతో కట్టెల పొయ్యిలు పలుచోట్ల దర్శనమిస్తున్నాయి. పాత రోజులను గుర్తు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్నగర్, నకిరేకల్, నల్గొండ, చౌటుప్పల్, దేవరకొండ, నాగార్జునసాగర్, భువనగిరి తదితర పట్టణాలలో గ్యాస్ కొరతతో హోటల్స్ మూత వేస్తున్నారు. ఆయా పట్టణాల్లో హోటల్స్ జనంతో నిత్యం రద్దీగా ఉంటాయి. గ్యాస్ దొరకకపోవడంతో టిఫిన్స్, భోజనాలు తయారు చేయడానికి ఇబ్బంది కలుగుతుంది. దీంతో హోటల్స్ టిఫిన్స్, భోజనం పై ఆధారపడ్డ వారు అవస్థలు పడుతున్నారు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒకవైపు ప్రజలు ఇబ్బందులు పడుతుండగా మరోవైపు హోటల్స్ మూసివేస్తుండడంతో ఎంతోమంది ఉపాధికి దూరమవుతున్నారు. కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారింది అంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం మాత్రం గ్యాస్ కొరత లేదని పేర్కొంది. గ్యాస్ గురించి ఎవరు ఇబ్బంది పడాల్సిన పనిలేదని ప్రభుత్వం ఒకవైపు అంటుండగా మరోవైపు ఇబ్బందులు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో గ్యాస్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. బుక్ చేసుకుంటే పలు సందర్భాల్లో కావడం లేదు. పలు సాంకేతిక కారణాలతో గ్యాస్ బుక్ కాక గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఏమి పాలు పోవడం లేదు. బుక్ చేసిన తర్వాత కాకపోవడంతో తెలుసుకునేందుకు గ్యాస్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. బుక్ అయిన వాటికి మాత్రం గ్యాస్ గోడౌన్స్ వద్ద వెంటనే సిలిండర్లు అందజేస్తున్నారు.

## ఆగిన వేతనాలు

### మొదటి పేజీ తరువాయి..

మండలాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది రోజు గ్రామాల్లో తిరుగుతూ పనులను పర్యవేక్షిస్తున్నారు. అయితే ప్రయాణ ఖర్చులు, ఇంటర్నెట్, కార్యాలయ నిర్వహణ వంటి ఖర్చులను సొంత డబ్బులతోనే భరించాల్సి వస్తోంది. మూడు సంవత్సరాలకు పైగా బిల్లులు విడుదల కాకపోవడంతో చాలామంది ఉద్యోగులు ఆర్థికంగా కుంగిపోతున్నారు.

ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏపీఓలు 15 మంది, ఈసీలు 13 మంది, సీఓలు 38 మంది, టెక్నికల్ అసిస్టెంట్లు 66 మంది, ఫీల్డ్ అసిస్టెంట్లు 265 మంది, ప్లాంటేషన్ మేనేజర్ 1 ఒకరు, సూపర్వైజర్ ఒకరు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి గత రెండు నెలలుగా వేతనాలు నిలిపివేయడంతో అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది.

**అప్పులపాలవుతున్న ఉద్యోగులు...**

పారితోషికం సమయానికి అందకపోవడంతో చాలా మంది సిబ్బంది బ్యాంకు రుణాలు, వ్యక్తిగత అప్పులు తీసుకుని కుటుంబాలను పోషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది ఉద్యోగులు పిల్లల చదువు, ఇంటి అద్దె, వైద్య ఖర్చులు తీర్చడంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. చేసిన పనికి చెల్లింపులు లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

**ఆర్థిక సంవత్సరం ముగింపు.. ఆశలు ఆవిరి?..**

ఇదిలా ఉండగా మరో 20 రోజుల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియబోతున్నప్పటికీ పెండింగ్ బిల్లుల విడుదలపై ప్రభుత్వం లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టత రాకపోవడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు బిల్లులు విడుదల కాకపోతే మరింత ఆలస్యం జరిగే అవకాశం ఉందని సిబ్బంది చెబుతున్నారు.

**స్పందన లేకపోతే ఆందోళనలు..**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 21 నెలలుగా పెండింగ్లో ఉన్న అడ్మినిస్ట్రేషన్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఈజీఎస్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇదిలా ఉంటే మూడు లక్షల పై చిలుకు పని దినాలు కల్పిస్తే ఆ మండలంలోని ఈజీఎస్ కార్యాలయం నిర్వహణకు అడ్మినిస్ట్రేషన్ చార్జీల కింద లక్ష ,రెండు నుంచి మూడు లక్షల లోపు పని దినాలు పూర్తిచేస్తే ఏడాదికి 85,000, లక్ష నుంచి 2 లక్షల లోపు పని దినాలు కల్పిస్తే 75,000 ,లక్షలోపు పని దినాలు కల్పిస్తే 60 వేల చొప్పున నిధులువిడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ జులై 6 ,2023న సర్క్యులర్ నెంబర్ 156 ద్వారా జీవో జారీ చేసింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి 21 నెలలు గడిచిపోతున్న నయా పైసా అడ్మినిస్ట్రేషన్ చార్జీల కింద ఈజీఎస్ కార్యాలయంలో పాలన వ్యవహారాలను నిర్వహిస్తున్న సిబ్బంది దొరికిన చోటల్లా అప్పులు, సప్పులు చేసి విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్న కనికరం చూపే నాథుడే కరువయ్యారు.

## బత్తాయి మార్కెట్‌ను సిద్ధం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ఉత్పత్తి, విస్తీర్ణం, దిగుబడులు, బత్తాయి సాగు చేస్తున్న రైతులు, బత్తాయి కొనుగోలు చేస్తున్న ట్రేడర్లు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కొండమల్లేపల్లిలో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో బత్తాయి రైతులు తీసుకువచ్చిన పలు విషవలను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బత్తాయి మార్కెట్ రైతులకు అందుబాటులో లేనందున ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు బత్తాయి రైతులను మోసం చేస్తున్నారని, బత్తాయి రైతులు సైతం మార్కెట్ సౌకర్యం కల్పించాలని సమావేశంలో గుర్తు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఏప్రిల్ ఒకటి నుండి బత్తాయి రైతులందరికీ లైసెన్స్ తీసుకునేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే సీజన్లో బత్తాయిని ఇక్కడే కొనుగోలు చేసేందుకు బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని చెప్పారు.

అలాగే బత్తాయిని కొనుగోలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న రైతు ఉత్పత్తి సంస్థ చురుకుగా పాల్గొనేలా చేయాలన్నారు. బత్తాయి మార్కెట్ అనుసంధానం తో పాటు, అవసరమైన సౌకర్యాలను కల్పిం చాలని, బత్తాయి కొనుగోలుకు అవసరమయ్యే పరికరాలన్నింటిని ముందే సిద్ధం చేసి ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ట్రేడింగ్ లైసెన్స్ ఉన్నవారికే బత్తాయి అమ్మే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే మేలు రకం బత్తాయిని సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, మార్కె టింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ట్రేడర్ అబిద్ అలీ, ఎఫ్ పిఓ వంశీకృష్ణ తదితరులు హాజరయ్యారు

# పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

**పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన**

**తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి..**

**రెవెన్యూ-ఫారెస్ట్ ,ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు..**

**యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి**

ప్రభాతవార్తప్రతినిధి, ఖమ్మం



పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్

### మొదటి పేజీ తరువాయి..

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దావతే ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్ద వాతావరణాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమెర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పట్టణ ప్రముఖులు, ముస్లిం మత గురువులు మరియు ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. యువత తప్పుదారులు పడకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భంగా అభివర్ణించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం మత గురువులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### ఉపాధిహామీ కూలీలతో సమావేశాలు, సమస్యలపై చర్చ

### ఉపాధిహామీ పేరుమార్పు, నిధుల కోతలపై కాంగ్రెస్ ఆందోళన



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామీణ కూలీలకు, రైతులకు కడుపునింపుతున్న ఉపాధిహామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని టీపీసీసీ సహాయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ విమర్శించారు. చిట్యాల మండలం లోని చిన్నకాపర్తి, బోయగుబ్బ, తాళ్లవెల్లంల గ్రామాలలో మంగళవారం వారు ఉపాధిహామీ పనులను సందర్శించి, సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కూలీలతో విధానసభలు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును దుర్బుద్ధితో వీబీజీరాంజీగా మార్చారని, కేంద్ర నిధుల్లో కోత విధించేందుకు 60, 40శాతం కేంద్ర, రాష్ట్ర నిధుల విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, కార్మికుల హక్కులను దెబ్బతీయడంతో పాటు వ్యవసాయానికి అనుబంధ పనులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో కూలీలు ఉపాధి లేక వలస వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ఉపాధి హామీ కూలీలతో విధాన సభలు, సమావేశాలు నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. అందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఆవుల సుందరయ్య యాదవ్, జోగు సురేష్, ఉపసర్పంచులు బెల్లంకొండ లావణ్య రఘు, బొమ్మగోని లింగస్వామి, పానుగుల్ల సునీత బుచ్చిరాములు, నాయకులు జనగాం నరసింహ గౌడ్, పానుగుళ్ల దశరథ, అండాలు, నీలం వెంకన్న, నల్లబెల్లి నరేష్, బొమ్మగోని మంగమ్మ, గందమల్ల అండాలు, పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ, వరికుప్పల చిరంజీవి, రూపని గణేష్, మెట్టు వెంకటేశం, అంతటి రాము, గురిజ గోపమ్మ, రెడ్డిమల్ల పరమేష్, గురిజ లింగస్వామి, రత్నారెడ్డి, ఎట్టయ్య, అంతటి శేఖర్, అంతటి గణేష్, నకిరేకంటి నర్సింహ, శ్రీను, లింగస్వామి, ప్రశాంత్, కొమ్మనపల్లి మల్లేష్, వీరమల్ల రమాదేవి, రామస్వామి, జోగు సందీప్ కుమార్, జోగు చిరంజీవి, ఉపాధిహామీ కూలీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కారు ఢీకొని వ్యక్తి మృతి

పెద్దవూర మార్చి 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రం మయూర్ భాంజ్ జిల్లా, గోకుల్ చంద్రపూర్, కలం గడియా గ్రామానికి చెందిన రామ్ రే ఎంబ్రం ( 23) సంవత్సరాలు అను అతను గత రెండు నెలల నుండి పెద్దవూర గ్రామ శివారులోని కార్తికేయ టెక్స్టైల్స్ కాటన్ మిల్లో కూలిగా పనిచేస్తున్నాడు. 16 వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో తన స్నేహితులు అయిన రూపా నాయక్, మంజు పూర్తి లతో కలిసి పెద్దవూర గ్రామంలో కూరగాయలు, కిరాణం వస్తువులు కొనుటకు గాను నడుచుకుంటూ కాటన్ మిల్లు నుండి బయలుదేరి పెద్దవూర వైపు వస్తుండగా అదే సమయంలో అంగడిపేట వైపు నుండి పెద్దవూర వైపు వెళ్తున్న కారు నెంబర్ గళి07బిని0584 గలదాని డ్రైవర్ సయ్యద్ షబ్బీర్ అను అతను, కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి రామ్ రేను వెనుక నుండి బలంగా ఢీ కొట్టాడు దాంతో రామ్ రే రోడ్డు పక్కన పడిపోయి తలకు తీవ్రమైన గాయం అవడం వల్ల అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడి బాబాయ్ వరుస అయినా దుంబీ సింగ్ అను అతని ఫిర్యాదు మేరకు పెద్దవూర ఎ.ప్రసాద్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది.

# అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

### సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు విధులకు హాజరుకావడం లేదని, సర్పంచ్‌లే స్వయంగా చెత్త సేకరణ చేస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం తీవ్రంగా ఖండించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించడం జరుగుతోందని తెలిపారు. గత పదేళ్ల పాలనలో కార్మికులు ఎదుర్కొన్న జీతాల సమస్యలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్క రించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రస్తుతం జీతాలు సక్రమంగా అందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేవలం రెండు నెలల బకాయిలు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలకు చెందిన కొందరు వ్యక్తులు కావాలనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో చెత్త సేకరణ పనులు నిరంతరం జరుగుతున్నాయని, ట్రాక్టర్ల ద్వారా పారిశుధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేయడం సరికాదని, ఇకనైనా ఇలాంటి బద్నాం చేసే చర్యలను మానుకోవాలని సూచించారు. గ్రామాలాభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పీజీ మూడవ సెమిస్టర్ ఫలితాలు విడుదల.

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 17



ఎంజియూ పరిధిలోని పీజీ మూడవ సెమిస్టర్ ఫలితాలను ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 10,92 మంది విద్యార్థులు హాజరు కాగా, 821 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు, 24 మంది విద్యార్థులు ప్రమోట్ అయినట్లు, 246 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో అనుత్తీర్ణులైనట్లు, ఫలితాల పూర్తి వివరాలు ఎం జి యు వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు సి ఓ ఈ జీ.ఉపేందర్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎం జి యు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజి రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, పర్సనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.సంధ్యారాణి, డా.లక్ష్మీప్రభ, డా. ప్రవళిక, డా.కళ్యాణి మరియు డా. బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 17

తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించేందుకు అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద కొత్తగా నమోదు చేసుకునే దరఖాస్తులను నేటి నుండి స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ పథకం కింద భూభారతి పోర్టల్ ద్వారా 28 ఫిబ్రవరి 2026 వరకు పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు అర్హులుగా పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుల సమర్పణకు మార్చి 25, 2026 చివరి తేదీగా నిర్ణయించబడింది. రైతులు తమ దరఖాస్తులతో పాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ మరియు బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ లేదా క్యాన్సిల్ చెక్‌ను తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు తెలిపారు.గడువు తేదీ లోపు దరఖాస్తులు సమర్పించి పథకం ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు.

# బొంగోనిచెర్వులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని 1,2,3 వార్డులలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామసర్పంచ్ కట్ట ఆశయ్య మంగళవారం ఉపసర్పంచ్ సామిడి సాయికృష్ణారెడ్డితో కలిసి కొబ్బరికొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామంలో మిగిలిఉన్న సీసీ రోడ్లతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో విడతల వారీగా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుణమాల భిక్షపతి, తీగల రాజ్యలక్ష్మి, శ్రీధర్ రెడ్డి, కట్ట సంధ్య, సత్యనారాయణ, బండారు రాఘవరెడ్డి, పుష్ప, పాటి అశోక్ రెడ్డి, అంగన్వాడి టీచర్ కట్ట యాదమ్మ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతో గ్రామ పంచాయతీలకు మహర్దశ

### బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు



**కట్టంగూర్, మార్చి 17, ప్రభాతవార్త,** దేశంలోని గ్రామ పంచాయతీల రూపురేఖలు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని, గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బిజెపి జిల్లా నాయకులు, మండలంలోని చెరువు అన్నారం వార్డు సభ్యులు గున్నాల నాగరాజు అన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, నిధుల వినియోగంపై వివరిస్తూ గతంలో నిధుల విడుదల కోసం రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లోకి మళ్ళి స్తోందని వివరించారు. ఈ నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, వైకుంఠ ధామాలు, పాఠశాలల మరమ్మతులు వంటి పనులు వేగవంతం కానున్నాయని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే ఖిజల్ జీవన్ మిషన్, పారిశుధ్య నిర్వహణ కోసం కేంద్రం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని స్థానిక పంచాయతీ పాలక వర్గాలు ఆయా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని మిర్ బాగ్ కాలనీలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం త్యాగము సేవాభావము ఆత్మశుద్ధి సోదర భావానికి ప్రతిక అనిఆమె అన్నారు. ఉపవాసం దీక్షలు పాటిస్తూ మనసును శాంతి సమాజానికి ఐక్యత కలుగుతాయని అన్నారు.అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం మన సంస్కృతి ప్రత్యేకతను ఆమె తెలిపారు భిన్న మతాలు భిన్న సాంప్రదాయాలు ఉన్నప్పటికీ మనమందరం ఒకటే అన్న భావనతో సామరస్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనురాధ, విజయలక్ష్మి, గౌసియా, రజియా సుల్తానా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో సామాజిక న్యాయం కల్పించని పక్షంలో రిలే నిరాహార దీక్షలు



**చిలుకూరు మార్చి 17 ప్రభాతవార్త**

చిలుకూరు మండలం,ఆచార్య లగూడెం గ్రామంలో చాకలి,మంగలి,యాదవ్స్ ,కుమ్మరి,మాదిగ,గౌడ,విశ్వబ్రాహ్మణ కులాలపై రెడ్డి వైశ్య కులాల సామాజిక వివక్ష పై గ్రామంలో పర్యటించిన చిలుకూరు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గ్రామంలో కుల వివక్షను రూపుమాపాలని కోరుతూ ఎమ్మార్వో కి అందజేసిన వినతి పత్రం కిగ్రామంలో సామాజిక న్యాయం కల్పించని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చిలుకూరు ఎమ్మార్వో కి గ్రామ పర్యటనలో విన్నవించుకున్న దళిత ,వెనుకబడిన వర్గాలు చిలుకూరు మేజర్ న్యూస్: చిలుకూరు మండలం,ఆచార్య లగూడెం గ్రామంలో చాకలి,మంగలి,యాదవ్స్ ,కుమ్మరి,మాదిగ,గౌడ,విశ్వబ్రాహ్మణ కులాలపై రెడ్డి వైశ్య కులాల సామాజిక వివక్ష పై గ్రామంలో పర్యటించిన చిలుకూరు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గ్రామంలో కుల వివక్షను రూపుమాపాలని కోరుతూ ఎమ్మార్వో కి అందజేసిన వినతి పత్రం కి స్పందించి ఆచార్యుల గూడెం గ్రామానికి విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ధ్రువ కుమార్ గ్రామానికి చెందిన శ్రీ కోదండ రామాలయ అభివృద్ధి కమిటీ గత కొద్ది రోజుల కింద కొన్ని అగ్ర ఆధిపత్య కులాలతో కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీలో సామాజిక వివక్ష జరిగిందని అన్ని కులాలను సమానంగా చూడాలని అవకాశం ఇవ్వాలని ఇరు వర్గాల వాదనలు అభిప్రాయాలు వింటున్న సమయంలో కొద్దిగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఈ విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేయడం జరిగింది ఈ కమిటీలో కులాల ప్రతిపాదికన ఆధిపత్య కులాలు అగ్రకులాలు మాత్రమే అధ్యక్షులుగా, ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉంటున్నారు,

# పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**అనంతగిరి మార్చి 17 ప్రభాత వార్త:**

మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ,పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గుగులోతు లీలాబాయి శ్రీనివాస్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తమ పశువులకు సీజన్ వారీగా టీకాలు వేయించాలన్నారు.పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న మందులను,టీకాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.మండల పశువైద్యాధికారి సురేంద్ర మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.పశువులకు నత్తల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసి రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు.రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి పశువుల కు ఉచితముగా మందులు పంపిణీ చేయనైనధి,పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా నాగమణి రవి,సూపర్ వైజర్ సైదులు,శరత్,గోపాల మిత్రులు నజీర్,రవీందర్,గోపాల్ రావు,సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న మెగా హెల్త్ క్యాంప్

**మునగాల ,మార్చి 17, ప్రభాతవార్త :**

ఈనెల 20న మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని విభాగాల వైద్య సిబ్బంది హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సేవ కోసం వైద్య క్యాంపును సద్వినియోగం చేసుకొని ఆర్థిక భారం లేకుండా ఆరోగ్యపరమైన సేవలు పొందాలన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మునగాల వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో క్యాంప్ జరుగుతున్నట్లు తెలిపారు.

# అంగన్వాడి లో అన్నప్రాసన్న



**మునగాల, మార్చి 17, ప్రభాతవార్త :**

అంగన్వాడీ లో అన్నప్రాసన్న కార్యక్రమాన్ని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ చేశారు. అంగన్వాడీలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల పటిష్టతకు కృషిచేసి పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందజేస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని క్రమం గర్భిణీలు బాలింతలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే గుడ్లు, బాలామృతం లాంటి ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లాంటి సమస్యల ను దూరం చేయవచ్చునారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు సభ్యులు గండు కోకిల,అంగన్వాడి టీచర్లు జి. సంధ్యారాణి,టి మాణిక్యమ్మ,ఎల్.కమల,పి. ఎల్లమ్మ,టీ.మణెమ్మ,డి. రూప, ఆయాలు రేష్మ తో పాటు పలువురు బాలింతలు, గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో ఇఫ్తార్ విందు

**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంలో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఆచరిస్తున్న ముస్లింలకు మంగళవారం మదీనా మసీదులో షేక్ జాన్ షరీఫ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రంజాన్ పవిత్ర మాస ప్రాముఖ్యతను తెలియజేశారు. కఠోర ఉపవాస దీక్షలను ఆచరిస్తూ భక్తి పారవశ్యాన్ని చాటుకుంటున్నారన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో, ముస్లిం మత పెద్దలు, ముస్లిం లు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలు లో ప్రభుత్వం విఫలం



**మునగాల , మార్చి 17, ప్రభాతవార్త**

:ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి పథకాల కు సంబంధించి ఇచ్చిన హామీల అమలు లో విఫల మైందని ఆయన విమర్శించారు. అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లాంటి సంక్షేమ పథకాలు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. భూ భారతి పేరుతో భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించి న రెవెన్యూ సదస్సుల వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇప్పటికైనా అధికార ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్క రించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎన్నికల హామీల అమలు పై తాసిల్దార్ సరిత కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రణబోతు శ్రీనివాసరెడ్డి, రెడ్డి పల్లి సైదులు, పార్టీ నాయకులు గోవిందా చారి, బేతం కపిల్ రెడ్డి, వీరబోయిన వినోద్, పాశం పవన్, తంగెళ్ల రాజేష,గుండు ప్రకాష్, సోమిరెడ్డివెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త :**



గ్రామంలో సమస్యలు గుర్తించి ,స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రామాపురం సర్పంచ్ ,నడిగూడెం మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేశారు. చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నామా నరసింహారావు, ఉప సర్పంచ్ మందుల నాగార్జున, వార్డ్ మెంబర్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త :**

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాదులో జరిగే గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశానికి హాజరు కాకుండా గ్రామపంచాయతీ వర్కర్లను ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వంలో ప్రజలకు కార్మికులకు స్వేచ్ఛ లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కొరకు హైదరాబాద్ వెళుతున్న సందర్భంలో అక్రమంగా అరెస్టు చేశారని ఈ అరెస్టులు సిఐటియుకి కొత్తేమీ కాదని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా గ్రామపంచాయతీ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మద్దతు పలికారు. సిఐటియు ఉద్యమాలకు రైతు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు షేక్ సుభాని చెమట నాగరాజు, మధుసూదన్, గంటపొంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ పంపిణీ

**నడిగూడెం, మార్చ్ 17, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన కె. ఉషారాణి కి పోస్టల్ డిపార్ట్మెంట్ చేతుల మీదుగా టైలరింగ్ సంబంధించిన మిషిన్ టూల్ కిట్టు మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది కావ్య కరివిరాల గ్రామ టిఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు రమేష్ పోస్టల్ సిబ్బందిమండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిపోర్టర్ నరేష్ మృతి

**అనంతగిరి మార్చి 17 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన అనంతగిరి మండల విలేకరి గొళ్ళ నరేష్ (40) తెల్లవారు జామున మృతి చెందారు.దీర్ఘకాలంగా విలేకరిగా పనిచేస్తున్న ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం సుమారు5 గంటలకు మృతి చెందినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు.విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు పలువురు రిపోర్టర్లు నరేష్ మృత దేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నరేష్ పేదల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు.బుదవారం మధ్యాహ్నం అమీనాబాద్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## ముందస్తు అరెస్టులు



మోతె, మార్చి 17 ప్రభాతవార్త

..తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన మోతె మండల గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ అరెస్టులను సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర ఖండించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు మండల అధ్యక్షుడు నవిలే నాగరాజు, ఉపాధ్యక్షుడు వట్టికూటి అవిలయ్య, ప్రధాన కార్యదర్శి గజ్జి లింగయ్య, జలగం తిరపయ్య, వీరయ్య, కాంపాటి నాగమణి లు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



మోతె, మార్చి 17 ప్రభాతవార్త..

.మోతె మండలంలోని మామిళ్ళగూడెం గ్రామంలో సర్పంచ్ కొరవి నాగమణి-వీరస్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ నందిని రమేష్ గాంధీ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, సీ.సీ. ష్రాఫ్ మెమోరియల్ హాస్పిటల్ సహకారంతో శ్రీవెంకటేశ్వర విద్యానిలయం ప్రాంగణంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కీళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి అనుభవజ్ఞులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అలాగే ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఏ.సోమారెడ్డి, పి.ఎస్.ఎన్.మూర్తి, కె.శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరం విజయవంతానికి స్కూల్ కరస్పాండెంట్ జానిమియా, డీన్ అజహరుద్దీన్, డైరెక్టర్ అబ్దుల్ అజాద్, ప్రిన్సిపాల్ సఫియా, ఉపాధ్యాయులు రాములు, నర్సయ్య, సైదులు, రమేష్ సహకారం అందించారు. ఈ శిబిరంలో డా.గోవింద్ గాంధీ, డా.అజయ్, డా.నవ్య రెడ్డి వైద్య సేవలు అందించగా, కోఆర్డినేటర్లు నరేందర్, సోలంకే విలాస్, ప్రసాద్, అరుణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి . మార్చి 17 ప్రభాత వార్త..

ఎమ్మెల్యే మందుల సామెలు ఇంటిపై దాడి చేసిన బీజేపీ ,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాస్ట్రో అన్నారు . మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం అన్నారు .ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంబాబు కొండరాజు కొండ పరుశురామ్ లు పాల్గొన్నారు.



## మానవత్వమా నీకు సలాం

హాలియా, ప్రభాతవార్త, మార్చి 17:



హాలియా మున్సిపాలిటీకి చెందిన లక్ష్మమ్మ మంగళవారం ఆకస్మికంగా మృతి చెందడంతో కిరాయి ఇంట్లోకి పార్థివదేహాన్ని రానివ్వని పక్షంలో అమీర్ అలీ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు షర్ఫుద్దీన్ (లల్లు) మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి వారి ఇంట్లో పార్థివదేహాన్ని ఉంచి బంధుమిత్రులకు సమాచారం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కుల మతాలకతీతంగా లక్ష్మమ్మ పాడెమోసి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో కూడా అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మమ్మకు బియ్యం, నిత్యవసర సరుకులు, ఐరన్ మంచం కూడా అందజేశారు. మానవత్వమే మన అందరి మతం అభిమతం అని చాటిన షర్ఫుద్దీన్ కు అమీర్ అలీ, పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ రద్దు

హాలియా, ప్రభాతవార్త, మార్చి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ సమావేశాన్ని మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎలక్ట్రానిక్ మీడియా సాగర్ నియోజకవర్గ కమిటీని రద్దు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వెంకట్ రెడ్డి, రాజు, బిక్షపతి, కోటి, శ్రీధర్ రెడ్డి, శివ, ప్రభాకర్, జాన్ రెడ్డి, ,వెంకట్ రెడ్డి, రమణ, నాగరాజు, చందు, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా అందచేత



మాడుగులపల్లి, మార్చి 17ప్రభాత వార్త

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణలో భాగంగా, పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా, ముస్లింలకు అందించే రంజాన్ తోఫా ను, మంగళవారం నాడు స్థానిక ఎమ్మార్వో సరోజ పావని చేతుల మీదుగా, ఇందుగుల, మాడుగులపల్లి గ్రామాలలో ముస్లిం మత పెద్దల, గ్రామ సర్పంచుల సమక్షంలో ముస్లిం మహిళలకు అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదయ్య, ఆర్ ఐ శ్యామ్,జీపీఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

## రైతు భరోసా పథకానికి ధరఖాస్తూ చేసుకోవాలి

మాడుగులపల్లి, మార్చి 17ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం రైతులకు,పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా పథకానికి, 2026 యాసంగి పంట సాయానికి, 2026 ఫిబ్రవరి 28 తారీఖు లోపు పట్టా దారు పాసు పుస్తకం పొందిన రైతులు, వ్యవసాయ,విస్తరణ అధికారి, మండల వ్యవసాయ కార్యాలయ పని దినాలలో నమోదు చేసుకోవాలని, మండల ఏ ఓ శివరాం ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు పిహెచ్‌సీ లో ప్రత్యేక వైద్యుల హెల్త్ క్యాంప్

మోతె, మార్చి 17 ప్రభాత వార్త..

.మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి భవాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో ఫిజిషియన్ (జనరల్ మెడిసిన్), ఆర్థోపెడిక్, పిల్లల వైద్యుడు (పెడియాట్రిక్స్), కంటి వైద్యుడు, డెంటల్, ప్రసూతి-గైనకాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని రోగులను పరీక్షి ంచి అవసరమైన చికిత్సలు, సలహాలు అందిస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందాలని ఆమె కోరారు.

## రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి

త్రిపురారం,మార్చి 17. ప్రభాతవార్త:.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించి పెట్టుబడి సహాయం రైతు భరోసా పథకానికి అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. 2025 2026 యాసంగి సీజన్ కు సంబంధించి 2026ఫిబ్రవరి 28 వరకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, డిజిటల్ సంతకం అయిన వారు, ఇంతకుముందు పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన దరఖాస్తు చేసుకో ని రైతులు, బ్యాంకు ఖాతా మార్చవలసిన రైతులు నిర్ణి త నమూనాలో దరఖాస్తులు పూర్తిచేసి అవసరమైన ధృవ పత్రాలను జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి కార్యాలయ పనివేళల్లో సమర్పించాలన్నారు.

## స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో 10 కే రన్



హాలియా, ప్రభాతవార్త, మార్చి 17 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నాగార్జునసాగర్ లోని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో 10 కేఎం వన్ నిర్వహించారు , ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డివి భాస్కరరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలోఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లకరా ఆదేశాల మేరకు నిర్వహించిన 10 కేఎం రన్ కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ వద్ద నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి వారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు దీనిలో భాగంగానే స్వచ్ఛభారత్ రక్తదాన శిబిరం అనాధ పిల్లలకు పేదవారికి దుస్తులు పంపిణీ ఆహార పదార్థాల అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అంతేకాక నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జున్ సాగర్ జెన్ కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్టు భద్రత విభాగం, మిర్యాలగూడ కు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ, చెస్ట్ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం విబిఎన్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

హాలియా, ప్రభాతవార్త, మార్చి 17 నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన పోలోజు సైదాచారి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని విబిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి నిరన్ ఈరోజు ఓవైసీ హాస్పిటల్ వద్ద సైదాచారి తండ్రి పోలోజు శ్రీనివాసాచారి నీ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. సైదాచారి ఆరోగ్య విషయమై ఓవైసీ హాస్పిటల్ డాక్టర్లను సంప్రదించగా ప్రస్తుతం సైదాచారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని త్వరలోనే ఐసీయూ నుంచి జనరల్ వార్డుకు షిఫ్ట్ చేయనున్నట్లుగా తెలిపారన్నారు. దాసరి నిరన్ మాట్లాడుతూ సైదాచారి వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని కావున దాతలు సహకరించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించగలరని కోరారు. విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో విబిఎన్ ఫౌండేషన్ సంస్థ ముందు ఉంటుందని అన్నారు.

## రైతు భరోసా కోసం మార్చి 25 లోగా దరఖాస్తు చేసుకోవాలి

గుర్రంపోడు,మార్చి 17, ప్రభాతవార్త

:గుర్రంపోడు మండలంలో ఇప్పటివరకు రైతు భరోసా అందని అర్హులైన రైతులు,ఫిబ్రవరి 28 వరకు నూతనంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి కోరారు. అప్లికేషన్ ఫారం తో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబర్లతో రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# క్రీడా ప్రాంగణం ప్రభుత్వ భూమి కబ్జా కోరల స్వాహా ....

**పోలీసులకు పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు**

**......, సర్వేనెంబర్ 168లో 5 ఎకరాల 22 గంటల ప్రభుత్వ భూమి మాదే అంటూ గత రెండు సంవత్సరాలుగా కుర్చి వేసిన వైనం...**





మర్రిగూడ, మార్చి17, ప్రభాతవార్త :

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణాన్ని నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గత రెండు ఏళ్లుగా కబ్జా చేస్తూ స్వాహా చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులుకానీ, ప్రజా ప్రతినిధులుగాని నిర్లక్ష్యం వహించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో సర్వే నెంబరు 158,160లో గల ఐదు ఎకరాల 22 గుంటల భూమిని క్రీడా ప్రాంగణానికి కేటాయించారు. దానిలో గత రెండేళ్లుగా గ్రామానికి చెందిన దాసరి నరసింహ, దాసరి హనుమయ్య అనే వ్యక్తులు ఈ భూమి తమదే అంటూ కబ్జా చేస్తూ స్వాధీనపరుచుకున్నారు. అందులో ఉపాధిహామీ పథకం కింద నాటిన చెట్లనుకూడా నరికివేసి గతంలో వ్యాపారస్తులకు అమ్ముకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సర్పంచ్‌గాని, పంచాయతీ సెక్రెటరీగానీ గ్రామ పెద్దలు ఇట్టి భూమి క్రీడా ప్రాంగణానికి సంబంధించిందని కబ్జాదారులకు తెలియపరచినప్పటికీ ససేమిరా అంటూ నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించారు. గతంలో కూడా పంచాయతీ సెక్రెటరీ ఉమా పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారంరోజులుగా క్రీడా ప్రాంగణాన్ని పూర్తిగా ఆక్రమించి ఉపాధిహామీలో నాటిన చెట్లను నరికి అమ్మివేసి ఉండడంతో గత్యంతరం లేక లెంకలపల్లి గ్రామ సర్పంచ్ పోలీసులకు, అదే విధంగా స్థానిక తహసిల్దార్ కు తక్షణ చర్యల నిమిత్తం ఫిర్యాదు చేశారు. అయితే గత వారం రోజులుగా తహసిల్దార్ జిల్లా కలెక్టర్ సమావేశంలో ఉండడంతో విచారణ జాప్యం జరిగింది. ప్రస్తుత సర్పంచ్ ఐతగోని పద్మ వెంకటయ్యగౌడ్‌తో సహా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమగ్ర సమాచారం. అయితే ఈ విషయంపై మర్రిగూడ ప్రభాతవార్త తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులను వివరణ కోరగా, వారం రోజులుగా కలెక్టర్ సమావేశాల్లో తాను ఉండడంతో సమయం కుదరలేదని, పైగా సోమ, ఆదివారాలలో కూడా సర్వేయర్ లేనందున జాప్యం జరిగిందని తెలిపారు. బుధవారం రోజున సదరు కబ్జా భూమిపై సర్వేయర్‌తో పూర్తి విచారణ జరిపించి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు..

చింతపల్లి, మార్చి17, ప్రభాతవార్త:



మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి మాలతీ వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ ముస్లింలకు సర్పంచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్నవారికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి రాజయాదవ్, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, పున్‌రెడ్డి నరసింహారెడ్డి, దాసరి మల్లయ్య, వడ్లకొండ విజయ్ కుమార్, మేకల వెంకటయ్య, బిక్కని రాణమ్మ, వార్డ్ మెంబర్ రాశిక శివకృష్ణ, నల్ల యాదగిరి, నక్క శివ, బొడ్డుపల్లి జంగయ్య, పరమేష్, జల్లెల్ల లక్ష్మయ్య, పంబలి రాజ్‌కుమార్, షేక్ ఖాదర్, సులేమాన్ ఖాసీం ఇమామ్, జహంగీర్, అక్బర్, అబ్బాస్, నజీర్, రషీద్, అన్వర్, అజ్మత్, వలబోతు ఆది నారాయణ, బీరెల్లి మహేష్, బిక్కని సాయి, నీల గణేష్, శిరమోని రాజు, వడ్ల కొండ వెంకటయ్య, నరసింహ, జబ్బు ఎల్లయ్య, మల్గం సుధాకర్, సన్నాయిల మహేష్, దార కుమార్, షేక్ ఎజాస్, పాల్గొన్నారు.

## క్రీడా విద్యార్థులకు 20 వేల ఆర్థిక సహాయం

కొండమల్లేపల్లి, మార్చి17, ప్రభాతవార్త:



కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజునాయక్ అన్నారు. మంగళవారం కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సోలిడార్ తెలంగాణ బదిరిల ఆశ్రమ పాఠశాల క్రీడా విద్యార్థులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల ఆలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 21నుండి 23వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి క్రీడలలో పాల్గొననున్నారు. విద్యార్థులలో ప్రతిభకలిగిన పేద విద్యార్థులు ఉండటంతో ఖర్చుల నిమిత్తం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీవారు ఈ ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ చేతుమీదుగా పాఠశాల నిర్వాహకుకు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలకు, హెల్పింగ్ హాండ్స్ సంస్థకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, పి సైదులు, అలుగుబెల్లి నాగార్జునరెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ , డబ్బు శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ కుమార్, వినోద్, సైదా నాయక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల అభివృద్ధిపై నిర్లక్ష్యం వీడనాడాలి

**నాయకత్వం లక్షణాలు లేని స్థానిక కాంగ్రెస్ నాయకులు**

**ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారూ**

**మాజీ చండూరు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం**



నల్లగొండ(గట్టుప్పల) మార్చి 17 ప్రభాతవార్త

గట్టుప్పల మండల కేంద్రం పరిసర గ్రామాల అభివృద్ధి పై నిర్లక్ష్యం వీడి పనులను వెంటనే చేపట్టాలని మాజీ చండూరు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు మంగళవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నాయకత్వం, అవగాహన లక్షణాలు లేకపోవడంతో మండల కేంద్రం అభివృద్ధి కాకపోవడానికి నిదర్శనమని విమర్శించారు మండల కేంద్రంలో రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు రెండు బస్సులు ఎదురెదురుగా వచ్చినప్పుడు వెళ్లలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గతంలో అధికారులు సర్వే చేసి రూ.5 కోట్ల వ్యయంతో డబుల్ సీసీ రోడ్డు, రూ.3 కోట్లతో సైడ్ డ్రెయిన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి హైదరాబాద్ ఈ య న్ సి కార్యాలయానికి పంపినప్పటికీ అవి పెండింగ్‌లోనే ఉన్నాయని విమర్శించారు. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. గట్టుప్పల–వాయిళ్లపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు అయినప్పటికీ తరువాత రద్దు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పనులను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే గట్టుప్పల–పుట్టపాక ప్రధాన రహదారిని పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బి కి మార్చి డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలన్నారు. నారాయణపూర్ ఆర్ అండ్ బి రహదారి పనులు కొనసాగుతున్నప్పటికీ గట్టుప్పల మండల కేంద్రం వరకు పూర్తి చేయాలంటే మరో రూ.10 కోట్లు అవసరమని తెలిపారు. చేనేత కార్మికులకు మంజూరైన పరికరాలు ఇప్పటికీ అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 110 స్టాండ్ మగ్గాలు, 100 చిటికె ఆసు యంత్రాలు, నూలు తిప్పే యంత్రాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయిందని, విద్యార్థులు మూడు సంవత్సరాలుగా ఆరుబయటే చదువుకుంటున్నారని తెలిపారు. అలాగే తాసిల్దార్ ఎంపిడిఓ పోలీస్ స్టేషన్ ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. మండల అభివృద్ధి కోసం స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు ఈ సమావేశంలో చిలుకూరు అంజయ్య పున్న కిషోర్ కర్నాటి వెంకటేశం భావండ్ల శ్రీనివాస్ పున్న ఆనంద్ నారని జగన్ జూలూరు పురుషోత్తం నేలాంటి వెంకటేశం చెరుకుపల్లి నాగేష్ ఖమ్మం రాజశేఖర్ ఉన్నారు.

# మునుగోడు వార్త

## భక్తిశ్రద్ధలతో పెండ్యాల వారి పంచాంగం ఆవిష్కరణ...!

చండూరు, మార్చి17, ప్రభాతవార్త:



శ్రీ పరాభవ నామ సంవత్సర "పెండ్యాల వారి పంచాంగాన్ని" నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో [illegible] ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ పరిరక్షణ తెలుగు వారి జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని సంబంధం ఉందని, శుభకార్యాల నుండి వ్యవసాయ పనులవరకు ప్రతి కార్యక్రమంలో పంచాంగం దిక్సూచిలా పనిచేస్తుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, కురుపాటి గణేష్, కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులుమేకల సాగర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

చండూరు రూరల్, మార్చి17, ప్రభాతవార్త:



చండూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగత కారణాల చేతనే రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. తన రాజీనామాను జిల్లా అధ్యక్షులు ఆమోదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పుల్లెంల గ్రామంలో రైతులకు కిట్లు పంపిణీ

చండూరు రూరల్, మార్చి17, ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల పుల్లెంల గ్రామ రైతువేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా మంగళవారం సేంద్రియ వ్యవసాయంపైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు ఒక బ్యాగ్, చిన్న గైడ్, పెన్, టోపీ, క్యాలెండర్ వంటివికలిగిన రైతు కిట్లు, భూసార కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కంల వెంకన్న, ఉపసర్పంచ్ ఉషయ, వ్యవసాధికారి చంద్రిక, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, గ్రామ రైతులు బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, పాలకూర రాములు, శేఖర్‌రెడ్డి, రాఘవేందర్, నర్సి రెడ్డి, రవి, గోపాల్, శ్రీశైలం, కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి అండగా నిలిచిన పదో తరగతి పూర్వ విద్యార్థులు

మర్రిగూడ మార్చి 17 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న స్నేహితుడిని ఆదుకోవడమే నిజమైన స్నేహమని మర్రిగూడ పదో తరగతి పూర్వ విద్యార్థులు నిరూపించారు ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన తోకల యాదయ్య దంపతుల ఇద్దరు కుమారులు గత నెల హైదరాబాద్ నాంపల్లిలో ఒక గోదాంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తోకల యాదయ్య కుటుంబానికి ఆయన చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు ఈ విషాద ఘటనతో చలించిపోయిన పూర్వ విద్యార్థులందరూ ఏకమై తమ వంతుగా ఆర్థిక సాయాన్ని సేకరించి రూపాయలు 86000 యాదయ్యకు అందజేశారు. చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న మిత్రుడికి ధైర్యాన్ని ఇచ్చారు తోటి స్నేహితుడి పట్ల వారు చూపిన ఈ మానవత్వంపై పలువురు గ్రామస్తులు ప్రశంసలు తెలిపారు

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్

**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** పేద, మధ్య తరగతి ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న నర్సింహ గౌడ్ సూచించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హెల్ప్ ఏజ్ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో టెలి మెడిసిన్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను మంగళవారం సంస్థ హెల్ప్ ఏజ్ ఇండియా చౌటుప్పల్ ప్రాజెక్టు హెల్త్ వర్కర్ బండారు నాగరాజుతో కలిసి సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల అవి పెద్ద వ్యాధులుగా మారుతున్నాయన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా వృద్ధులు, పేద ప్రజలు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో



ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకోగా వీరికి డాక్టర్ దివ్యశ్రీ బీపీ, డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బొడ్డు అవినాష్, హెల్ప్ ఏజ్ ఇండియా వాలంటీర్ కుడికాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు రత్నం నాగరాజు, నాయకులు బత్తుల నర్సింహ, కత్తుల లింగస్వామి, మిద్దెల రామలింగయ్య, రెడపాక యాదయ్య, దోర్నాల యాదయ్య, బొబ్బల లక్ష్మారెడ్డి, గాదరి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, గ్యాస్ రీఫిల్ సెంటర్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించిన సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ వినియోగంలో ఉన్న 15 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న వారిపై ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లైస్ అధికారులు దీపక్, సైదులుగౌడ్, జ్యోతి, ముబీన్, రవీందర్ రెడ్డి, సైదులు , కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మెట్టు మెట్టుకు బొట్లు.. స్వామివారికి మొక్కు తీర్చుకున్న సర్పంచ్

రామలింగేశ్వర స్వామి గుట్టపైకి ఉన్న మెట్లకు బొట్లు పెట్టుకుంటూ దర్శనం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా చక్రరథోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వరస్వామి గుట్టపైకి ఉన్న ప్రతి మెట్టుకు బొట్లు పెట్టుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నట్లు గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న నర్సింహా గౌడ్ తెలిపారు. దీంతో ఆమె బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందింది. ఈనేపథ్యంలో తన కోరిక నెరవేరినందుకు కృతజ్ఞతగా శ్రీరామ లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి జరిగిన చక్రరథోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా



గుట్టపైకి ఉన్న మెట్టు మెట్టుకు బొట్లు పెట్టుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గుట్టపైకి మెట్ల వెంట బొట్లు పెట్టుకుంటూ భక్తిశ్రద్ధలతో సర్పంచ్ మొక్కు తీర్చుకోవడం భక్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై డిండిలో ఓపెన్ ఫోరం

## టీ.ఏ.లపై రూ. 75 వేల రికవరీ



**డిండి, మార్చి 17, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని డిండి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏప్రిల్ ఒకటి 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. ఈ 15వ విడత సామాజిక తనిఖీలో కూలీల మీద ఖర్చుపెట్టినటు వంటి 5 కోట్ల 34 లక్షల 14, 796 రూపాయలకు సంబంధించి డిండిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించగా ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ లపై రూపాయలు 75 వేల రికవరీ విధించారు. ఓపెన్ ఫోరంలో గ్రామం వారిగా సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ .టి.ఏం. వేణు కూడా పాల్గొన్నారు. విధానపరమైన టువంటి మస్టర్ కొట్టివేతలు తదితర అంశాలు సంబంధించి కొన్ని అభియోగాలు రావడం జరిగింది. ఈ అభియోగాలన్నీ మళ్ళీ పునరావతం కాకుండా సిబ్బంది చొరవ తీసుకోవాలని డివివో చకిలం వేణుగోపాలరావు సమీక్షలో సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పి బృందాలు పాల్గొన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. వై.శేఖర్ రెడ్డి, డివిఓ వేణుగోపాల్ శర్మ, అంబుడ్స్ మాన్ మహ్మద్ ఘోరీ, ఎపిడి బాలకృష్ణ, ఎంపిడిఓ వెంకన్న, ఏపిఓలు శ్రీనివాస్, జయరాజ్, ఈసిలు వెంకటా చారి, రాజు, మదన్ లాల్, చంద్రశేఖర్, వెంకటయ్య, లాలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర గ్రామం కోసం - పారిశుద్ధ కార్మికుల సంక్షేమం తప్పనిసరి'

'స్వచ్ఛ గ్రామం - కార్మికుల కృషికి కృతజ్ఞతలు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 17** పరిశుభ్ర గ్రామం కోసం - పారిశుద్ధ కార్మికుల సంక్షేమం తప్పనిసరి అని చెరువుగట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన పారిశుద్య వారోత్సవాల్లో మంగళ వారం గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు కమ్మంపాటి వెంకటయ్య, రేగట్టే ప్రియాంక నరేష్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, వంటేపాక శిరీష శివ, దానోజు బిందు కోటి, పిట్టల నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ: "గ్రామం పరిశుభ్రంగా ఉండటానికి పారిశుద్య కార్మికులే ప్రధాన కారణం. వారు పగలు రాత్రి శ్రమిస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి. వారికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ప్రభుత్వం అందించే అన్ని ప్రయోజనాలు వారికి అందేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ కోసం సంవత్సరానికి సరిపడా సబ్బులు, నూనెలు వంటి అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. గ్రామం బాగుండాలి అంటే పారిశుద్ధ్య కార్మికులు బాగుండాలి అని అందరూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మెరుగైన ఫలితాలపై దృష్టి సారించాలి

డిఇఓ... పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన బిక్షపతి

**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 17** పదో తరగతి ఫలితాలు పై దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని గత సంవత్సరంతో పోలిస్తే మరింత మెరుగుపర్చాలని లక్ష్యంగా తీసుకుని రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఫలితాల మెరుగుదలకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి, పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎలా ఎదుర్కోవాలో, నూటికి నూరు శాతం మార్కులు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై స్పష్టమైన అవగాహన కల్పించారు.



మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించిన డీఈఓ, మెనూ నిబంధనలు కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను సందర్శించి, విద్యార్థుల్లో పోషకాహారంపై అవగాహన పెంపుకు ఇది దోహదపడుతుందని అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ , ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన" పథకం లబ్ధిదారులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 15** మంగళవారం ఆయన "ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన" పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన మంగళవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటి రూఫ్ టాప్ పై ఒక కిలో వాట్ సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొంటే ప్రతినెల 436 రూపాయల ఆదాయాన్ని పొందవచ్చని, 2 కిలో వాట్లయితే 1328/,3 కిలో వాట్లకు 2330 / రూపాయల ఆదాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒక కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 30000/ రూపాయలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం 18 వేల రూపాయల సబ్సిడీని ఇస్తుందని, రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు , 3 కిలో వాట్లకు 78 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా వినియోగదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతి గృహ విద్యుత్ వినియోగదారునికి నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్తు వస్తుందని,సోలార్ ప్లాంట్ ద్వారా నెలసరి విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవడమే కాకుండా, విద్యుత్ బిల్లులు, కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులకు అదనపు ఆదాయం వస్తుందని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన వెల్లడించారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ ఈ పథకానికి అర్హులని, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ ఉండాలని, గతంలో సోలార్ సబ్సిడీ పొంది ఉండరాదని తెలిపారు .ఆసక్తి ఉన్నవారు [illegible] పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.మూడు కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థకు ఎలాంటి ష్యూరిటీ అవసరం లేని వడ్డీ రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన వెల్లడించారు. సబ్సిడీ పొందేందుకు లబ్ధిదారులు బ్యాంక్ అకౌంట్ వివరాలు, విద్యుత్తు మీటర్ నంబర్ ను ఇస్తే సరిపోతుందని ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఎక్కువ మంది వినియోగదారులు సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లాలో అవగాహన కల్పించాలని, ఆసక్తి ఉన్న వారి పేర్లను ఏప్రిల్ 2న నిర్వహించే "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గ్రామ సభలో రిజిస్టర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెడ్ కో జిల్లా మేనేజర్ బి. సంతోష్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ డి డి సుభాషిణి,ఉద్యాన అధికారి అనంత రెడ్డి,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

# ఉగాది రోజున ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

## ఎంపీడీవోలకు ఆదేశించి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17** మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల ఏర్పాటుతోపాటు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని,వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులు సైతం చేయాలని కలెక్టర్ చెప్పారు. శాసనసభ్యుల సమ్మతితో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయాలి.ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పాఠశాల టాయిలెట్లు, గ్రామ సమాఖ్య భవనాలు ,గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలను గ్రౌండ్ చేయాలని, మొదలు పెట్టని వాటి వివరాలు సమర్పించాలన్నారు. ఏప్రిల్ 2న నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్ల జాబితా రూపొందించి ఎంపిడివోలకు పంపించాలని ,అలాగే మండల జిల్లా స్థాయి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలలో చదివి వినిపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జనగణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,ఇండ్ల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని, తక్షణమే గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి సమస్యలున్న చోట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఎంపిడివోల ను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఆసక్తి ఉన్న లబ్ధిదారుల పేర్లను ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభల్లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఈ పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా, విద్యుత్ ఆదా చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, ఉన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో పైసా వసూల్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోండి.

### హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్.రవి ప్రకాష్‌ను సస్పెండ్ చేయాలి

### చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ .

**దేవరకొండ, మార్చి 17,ప్రభాత వార్త :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ విషయంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ,సిబ్బంది సరి అయినటువంటి సమయపాలన పాటించక పోవడం, సరైన మౌలిక సదుపాయాలు (ఎండాకాల సమయంలో తాగునీరు లేకపోవడం)డ్రెస్ కోడ్ పాటించకపోవడం, పేషెంట్లకు తగినట్టుగా వైద్యులు ఉన్నప్పటికీ వైద్యులు అందుబాటులో లేకపోవడం, డ్యూటీ డాక్టర్ కూడా సమయపాలన పాటించకపోవడం, వైద్య సిబ్బంది డాక్టర్లు, సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ కూడా దురుసుగా ప్రవర్తించడం వలన పేద ప్రజలకు సరైనటువంటి వైద్యం అందక ఇబ్బందులకు గురవుతున్నారు .రక్త పరీక్ష ,ఎక్సే కొన్ని రకాలైనటువంటి పరీక్షలు చేసేటటువంటి వ్యక్తులు పేషంట్ల దగ్గర దురుసుగా ప్రవర్తిస్తూ మా దగ్గర పరీక్షలు లేవు మేము చేయలేము బయట ప్రవేట్ హాస్పిటల్ లో చేయించుకోమని దురుసుగా మాట్లాడటం జరుగుతుంది.థైరాయిడ్ సంబంధించి పరీక్షలు చేయకపోవడం మందులు ఇవ్వకపోవడం ఇది కాక డెలివరీ సెక్షన్ లో నర్సులు, ఆయాలు డబ్బులు వసూలు చేయడం ఎమర్జెన్సీ వార్డులలో కూడా పనిచేసేవారు డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది . ఈ ఎన్ టి డాక్టర్ లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది.పేద ప్రజలకు సరైన వైద్యం అందించక ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్పిటల్ ఒక మాయగా తయారయింది. ఇట్టి విషయంలో పై అధికారులు పర్యవేక్షించి పేద ప్రజలకు న్యాయం చేయాలి లేనియెడల పెద్ద ఎత్తున న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు ,పున్న వెంకటేష్ ,పున్న బిక్షమయ్య, భీమగోని శివగౌడ్ , పెరికేటి శ్రీనివాసాచారి, చిన్న గోని శ్రీనివాస్ గౌడ్, శివ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ఉద్యాన రైతులకు అందిస్తున్న మినీ ట్రాక్టర్లు, కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 17** మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉద్యాన రైతులకు సమీకృత ఉద్యాన మిషన్ కింద 40 శాతం సబ్సిడీపై 3 మినీ ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా జిల్లాకు 30 మినీ ట్రాక్టర్లు రాగా మొదటి విడతన ముగ్గురికి వీటిని అందజేశారు. అంతేకాక 1250 మంది ఉద్యాన రైతులకు ఒక్కొక్కటి 550/ రూపాయల విలువ చేసే 5 రకాల కూరగాయలు, ఆకుకూరల మినీ కిట్లను రైతులకు అందజేయనున్నారు. కాగా జిల్లాలోని 8 డివిజన్లోని ఉద్యాన రైతులకు అందించనున్నారు. వేసవిలో ఈ కూరగాయలు,ఆకు కూరలు పండించేందుకు రైతులకు అందించనున్నారు. రైతులు కూరగాయల మినీ కిట్లను, అలాగే మినీ ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మినీ ట్రాక్టర్లతో పాటు, వాటికి అవసరమైన రోటవేటర్లు, నాగళ్ల వంటివి కావాలని ఉద్యాన రైతులు జిల్లా కలెక్టర్ తో కోరగా ,వచ్చే ఆర్థిక సంవత్సరం వీటిని అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన శాఖ డిడి సుభాషిణి,ఉద్యాన అధికారి ఆనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

నల్లగొండ,మార్చి 17, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం సోదర సోదరీమణులకు మంగళవారం రంజాన్ తోఫా కిట్టులను టీఎన్జీవోస్ నలగొండ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ అధ్యక్షుడు నాగిళ్ల మురళి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక టీఎన్జీవోస్ అని కోరుకుంటూ అన్ని మతాల ఉద్యోగస్తులను కలుపుకొని సోదర భావంతో ఉంటూ ఉద్యోగుల సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ హక్కుల సాధనలో నిరంతరం శ్రమిస్తూ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉండే గంగా జమున తహజీబ్ కు ప్రతీకగా టిఎన్జీవో సంఘం ఉంటుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా అల్లాను ప్రార్థిస్తూ దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కఠిన ఉపవాసా దీక్షతో భగవంతుని ప్రార్థిస్తారన్నారు.భగవంతుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. టీఎన్జీవోస్ కార్యదర్శి జె శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, మహమూద్ ,మనోజ్ ప్రదీప్, రణదేవ్, ఆంజనేయులు,గోవర్ధన్ రెడ్డి, అజిముద్దీన్, రమ్య సుధా, లక్ష్మి,నజీర్ ,సత్యనారాయణ, బిక్షమయ్య, సుమన్ జిలానీ ,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా

**బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త:**

గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జడ్పీ సీఈవో శోభారాణి పేర్కొన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో గల నర్సరీ ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. పాలకవర్గం ఐక్యమత్యంతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్ ముదిరాజ్, తోరుపునూరి అశ్విని బాలరాజు గౌడ్, దంతూరి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, బింగి సంజయ్ కుమార్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నివారించాలి

**రామన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త**

యువనోపాదులను దెబ్బతీస్తున్న గ్యాస్ కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నివారించాలని సి.పి.ఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ డిమాండ్ చేశారు. సుభాష్ సెంటర్ వద్ద మంగళవారం సిపిఐ కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాద మొండి నిర్ణయాలకు వ్యతిరేకంగా సుభాష్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం ఏర్పడినప్పుడు ఎగుమతులు దిగుమతుల విషయంలో దేశానికి అవసరమైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ దిగుమతులను ముందస్తుగానే గుర్తించి తగిన నిల్వలను ఏర్పాటు చేయకుండా దేశవ్యాప్తంగా ప్రజలను వారి జీవనోపాదులను దెబ్బ తినే విధంగా చేశారని ఆరోపించారు. గ్యాస్ కొరతను ముందస్తుగా గుర్తించకుండా కాలయాపన చేసి నిరక్ష్యంతో ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టించారని, అమెరికా, ఇరాన్ పై చేస్తున్న దాడిని



ఖండించి శాంతి వాతావరణం నెలకొనేలా చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం యాదయ్య ,పల్లె మల్లేశం, పర్స సుదర్శన్, ఊట్కూరు కృష్ణ, ఊట్కూరు శీను, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, కడమంచి జగన్నాథం, వీసం గాలయ్య, ఊట్కూరు శంకర్, జెల్లా అంబయ్య, శ్రావణ్ ,ఊట్కూరు శంకర్, తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి ఎమ్మెల్యే ఇంటిపై దాడికి నిరసన

**మోత్కూరు, మార్చి 17 ప్రభాతవార్త:**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంపై భారతీయ జనతా పార్టీ శ్రేణులు జరిపిన దాడిని నిరసిస్తూ మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. బండి సంజయ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సామెల్ ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. రాష్ట్రంలో అలజడి సృష్టించాలని బీజేపీ చూస్తోందని, ఇలాంటి భౌతిక దాడులతో భయపెట్టలేరని వారు హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం సిగ్గుచేటని వారు అన్నారు. ఈ



కార్యక్రమంలో కౌన్సిలర్ గానగని శైలజ నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మెంట నగేష్, కుర్మిళ్ళ రాములు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, యాదయ్య, భగవంత్, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, ఎడ్ల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి, బందెల రవి, కూరెళ్ళ నవీన్, కందుకూరి మురళి, చిప్పలపల్లి స్వామి, గొలుసుల దుర్గయ్య, మున్నీరు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ మార్చి 17 ప్రభాతవార్త**

:మండలంలోని పైల్వాన్ పురం గ్రామ శివారులో గల బునాది గాని చెరువు గోదావరి జలాలతో నిండి కలకలలాడుతుండడంతో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బునాది గాని చెరువు వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అపర భగీరథుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలని సదుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మల్లన్నసాగర్, బస్వాపూర్ రిజర్వాయర్ ను నిర్మించిన సంగతి అందరికి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్, మల్లన్న సాగర్ ద్వారా బస్వాపూర్ రిజర్వాయర్ నిండి ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని బునాది గాని చెరువుని గోదావరి జలాలతో నిండి కళకళలాడుతున్న ఏళ్ల నాటికల నెరవేరడంతో ఈ ప్రాంత ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, మాజీ ముఖ్యమంత్రి చేసిన మహోత్తర ఘట్టమొని, అందుకు జిల్లా ప్రజలంతా ఆయనకు రుణపడి ఉండాలని అన్నారు. ప్రస్తుత



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెబుతూ రైతులను నట్టేట ముంచే కార్యక్రమాలు చేస్తుందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై నిందలు వేసి కేసీఆర్ ను కించపరుస్తున్నారని ప్రజలు గుర్తించి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగ్గుళ్ల శ్రీనివాస్, నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, పలుసం రమేష్, కొమురెల్లి సంజీవరెడ్డి, కాసుల కృష్ణ, సర్పంచులు ఆవుల నరసింహ, బొడిడె లింగస్వామి, తాడూరి లలిత లింగస్వామి, సురకంటి మురళీధర్ రెడ్డి, జక్కుల వెంకటేశం, మల్లారెడ్డి, రామాచారి, జువ్వగాని సుమన్, కళ్లెం మారయ్య, పలుసం రాజు, బర్ల నాగార్జున, బుంగ ప్రవీణ్, బొడిగె చందు, తదితరులు పాల్గొన్నారు.

## సామేల్ ఇంటిపై దాడి పిరికిపంద చర్య

**మోత్కూర్, మార్చి 17 ప్రభాతవార్త:**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై బీజేపీ కార్యకర్తలు, నాయకులు దాడి చేయడం పిరికిపంద చర్య అని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే సామేల్ చేసిన వ్యాఖ్యలు కొంతమంది మనోభావాలను దెబ్బతీశాయని తెలిసిన వెంటనే ఆయన వివరణ ఇచ్చినప్పటికీ, ఈ విషయాన్ని పెద్దదిగా చూపిస్తూ మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా ఆయన ఇంటిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాజకీయ విభేదాలను హింస రూపంలో వ్యక్తం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## తుర్కల షాపురంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం



**గుండాల మార్చి 17 ప్రభాతవార్త :**

మండలంలోని తుర్కల షాపురం గ్రామంలో పశుసంవర్ధకశాఖ , పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ రైతులకు పశువైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 284 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయగా, 48 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ మాట్లాడుతూ, పశువులలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాలను వినియోగించుకుని పశువులను రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునగల్ల లిల్లీ గణేష్, ఉపసర్పంచ్ పురుగుల సరిత, గోపాలమిత్ర సూపర్ వైజర్ భానుచందర్, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ, శేఖర్, శ్రీను, నరేశ్, వార్డు సభ్యుడు నర్సయ్య, గ్రామ నాయకులు , రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రంథాలయ చైర్మన్‌గా కోమటి మత్స్యగిరి నియామకం



**మోత్కూర్, మార్చి 17 ప్రభాతవార్త:**

మోత్కూర్ శాఖా గ్రంథాలయ చైర్మన్‌గా కోమటి మత్స్యగిరిని నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.డీ. అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కోమటి మత్స్యగిరికి అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యగిరికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్, మోత్కూర్ శాఖా గ్రంథాలయ అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిస్తీ మార్గదర్శకత్వంలో మోత్కూర్ గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మత్స్యగిరి తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం ఇప్పటివరకు 12 వేల పుస్తకాల సేకరణతో పాటు సుమారు రూ.10 లక్షల వ్యయంతో అదనపు రీడింగ్ హాల్ ఏర్పాటు చేయడంలో చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. త్వరలో జరిగే ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా చైర్మన్‌తో కలిసి పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తనను విశ్వసించి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిస్తీకి కోమటి మత్స్యగిరి కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన

**మిర్యాలగూడ, మార్చి 17. ప్రభాతవార్త:.**

రైతులు వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను పాటించి వ్యవసాయ విధానంలో వాతావరణం తట్టుకునే వ్యవసాయ వ్యవస్థలు మంచి వ్యవసాయ పద్ధతులు అవ లంబించి అధిక రాబడి పొందే పద్ధతులపై అవగాహన అవసరమని త్రిపురారం మండలం కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వి. శ్రీధర్ అన్నారు. మంగళవారం దామర చర్ల మండలంలోని స్థానిక రైతు వేదికలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మిళిత సమగ్ర వ్యవసాయ విధానాలపై శిక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు వివిధ పంటల సాగు తో పాటు ఏడాది మొత్తం అదనపు ఆదాయం వచ్చే వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, కోళ్లు, చేపలు, తేనెటీగల పెంపకం తదితర పలు అంశాలపై శిక్షణతో కూడిన అవగానే కల్పించారు. రైతులు ఈ విధానాలు అవలంబించడం వల్ల ఈ ఏడాది మొత్తం ఆదాయం రావడంతో పాటు రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించడం, కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పన, ఒకదాని వ్యర్థం మరొకదానికి ఆహారంగా



ఉపయోగపడటంతో పాటు మరెన్నో లాభాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఋ షేంద్ర మణి, ఉద్యానవన శాఖ అధికారి నసీమా, ఆత్మ ప్రాజెక్టు చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, బి టి యం గిరి, ఏటీఎం కృష్ణ ఏఈవోలు పార్వతి, ప్రియాంక, అజ్మీర సైదులు నాయక్, సర్పంచ్ మంగత్తా తదితరులున్నారు.

## పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త**





మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పన్నులు బకాయిలు ఉన్న యాజమానులు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధి కి సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ జె.శ్రీనవాస్ కోరారు. స్థానిక కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పట్టణం లో ఈ ఏడాది పన్నుల వసూళ్ల లో 34 శాతం చేసినట్లు తెలిపారు.రూ.12 కోట్లు వసూళ్ళ లో సుమారు రూ. 7 కోట్లు వసూలు చేశామని ,మరో రూ. 5 కోట్లు వసూళ్ల చేస్తే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయని అన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లేక్స్ లో బకాయిలు ఉన్న రూ.75 లక్షల కు రూ.41లక్షలు వసూలు చేశామన్నారు. బకాయిలు ఉన్న ఇంటి , వ్యాపార యాజమానులు పన్నులు చెల్లించకపోతే ఈ నెల 20 నుంచి విద్యుత్ ,నీటిసరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు .ఇప్పటికే 5 వేల మందికి రెడ్ నోటీసులు జారీ చేశామన్నారు. మున్సిపల్ సిబ్బంది ,ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి



**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, మిగతా వాటిని విస్మరించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. మోటార్ సైకిల్ పై స్థానిక సిపిఎం కార్యాలయం నుండి సాగర్ రోడ్డు మీదుగా పట్టణ సమస్యలపై నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరంకార్యాలయం ఎదుట పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ పేద ప్రజలు, నిరుద్యోగులు,రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులు మహిళలు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా రుణమాఫీ నూతన పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం అందిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వారి కోరికను తీర్చకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా యూరియా పై యాప్ ను పెట్టడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తొలగించాలని కోరారు. పట్టణంలో నివాస గృహాలపై నుండి వెళ్తున్న హై టెన్షన్ కరెంటు తీగలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి,రవి నాయక్,నూకల జగదీష్ చంద్ర, వెంకటరెడ్డి, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రమోళి మృతి

**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవా**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులు చెరుపల్లి చంద్రమోళి మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు బీజేపీ నాయకులు పుర ప్రముఖులు సంతాపం తెలిపారు. వాసవి కపుల్స్ క్లబ్ అవయవ దాన విభాగ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి విజయభాస్కర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల అంగీకారంతో చంద్రమోళి కళ్లను డైమండ్ నేత్ర నిధి ద్వారా సేకరించి అగర్వాల్ హాస్పిటల్ కు పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రమోళి కుమారులు మురళి, బాలకృష్ణ,కరుణాకర్, నవీన్, డాక్టర్లు అశ్విన్ కుమార్, శ్రీనివాసరాజు, సతీష్, కిషోర్, శ్యామ్ లతో పాటు నేత్ర నిధి టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త**





తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో టీచర్స్ భవనంలో ఇఫ్తార్ నిర్వహించారు. సామాజిక స్పృహ లో భాగంగా ముస్లిం సోదరఉపాధ్యాయులకు,ఇఫ్తార్ ఏర్పాటు చేశామని సంఘ బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి, జిల్లా కార్యదర్శులు , నల్లపురాజు వెంకన్న, మోర్తాల శ్రీనివాసరెడ్డి , ఆడోతు చిన్న వెంకన్న నాయక్ , జాకీర్ హుస్సేన్, ఉస్మాన్, సాజిద్ అలీ, పాష, గులాం అహ్మద్, కరీం, మండల బాధ్యులు, ముస్లిం సోదర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోదర భావంతో పండుగలను జరుపుకోవాలి

**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ లో గల ఉన్న పాత ఈద్గాలో 30 లక్షల తో నిర్మిస్తున్న సిసి ప్లాట్ ఫామ్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పరిశీలించారు. ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్ పండగల సందర్భంగా నమాజ్ చేసుకునేందుకు వీలు కలిగే విధంగా సౌకర్యాలుకల్పించడంలో భాగంగా సిసి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పాత ఈద్గాకు చుట్టూ పహారి గోడ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. సోదర భావంతో పండుగల జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి హమిదోద్దీన్ (మోయిజ్),ఎండి సలీం, కాంగ్రెస్ నాయకులు అయూబ్, అబ్దులా, ఇమ్రాన్, పర్వేజ్, స్థానికులు వసీం తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త



## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**మాడుగులపల్లి, మార్చి 17ప్రభాత వార్త**

జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఇందుగులలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా, ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు సీ ఎచ్ పద్మావతి మాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుట కు,పాఠశాలల్లో ప్రభుత్వ పాలన ఎలా సాగుతుందో విద్యార్థులకు తెలిసేలా, అవగాహనా కల్పించడం జరిగిందని,ఒక్క రోజు విద్యార్థులు ఉపాధ్యాయులు గా,ప్రధానోపాధ్యాయులుగా, జిల్లా కలెక్టర్ గా, డిఈఓ గా, ఎంఈఓ గా,వ్యవహారించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,రవీందర్, రాధిక, చక్రదర్ అరుంధతి వెంకటేశ్వర్లు, వెంకటయ్య, జానయ్య విద్యార్థిని విద్యార్థులున్నారు.

## ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త**



ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణం లోని 6 వార్డు ఇందిరమ్మ కాలనీలో స్థానిక కౌన్సిలర్ ఆడావత్ అశోక్ నాయక్ తో కలిసి పర్యటించి సమస్యలతో పాటు వార్డు పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించారు. అనంతరం కౌన్సిలర్ అశోక్ నాయక్ మాట్లాడుతూ 6 వార్డులో నెలకొన్న డ్రైనేజీ, వాటర్, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జే.శ్రీనివాస్, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు హైమద్ ఖాన్, వార్డు అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, ఆంజనేయులు, నాగు నాయక్, పల్లె భాస్కర్, ఉపేంద్ర చారి, అంజి, ఉపేందర్,వనిజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు

**మాడుగులపల్లి, మార్చి 17ప్రభాత వార్త**



ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా, మండలంలోని పాముల పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో, ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు, పిఎచ్ సీ డాక్టర్ సత్య నారాయణ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో నల్లగొండ గవర్నమెంట్ ఆసుపత్రి నుంచి, కంటి వైద్యులు, డెంటల్ డాక్టర్, ఆర్థో, పిడియాట్రీషన్ పాల్గొని, వృద్దులకు, మహిళలకు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# ఫణిగిరి గట్టు మోడల్ కాలనీ ఇండ్ల పనుల పరిశీలన పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 17, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలని ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవా రం ఆయన ఫణిగిరి గట్టు మోడల్ కాలనీ అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లా డుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదు గా మోడల్ కాలనీ ప్రారంభించేందుకు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు వేగవంతం చేశామని, నిరంతరం ఈ పనులను పర్యవేక్షిస్తు న్నట్లు ఆయన తెలిపారు. సీఎం పర్యట న సందర్భంగా రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలని తో పాటు అంతర్గత రోడ్లు, సభాస్థలి, మొక్కలు నాటడం, అలాగే హెలిపాడ్ స్థలాన్ని ఈ సందర్భంగా పరిశీలించి ఆయన పలు సూచనలు చేశారు. మోడల్ కాలనీ ఇండ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగ్గా పారదర్శకంగా ఉండాల ని, అర్హత లేని వారికి జాబితాలో లేకుం డా అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, మిషన్ భగీరథ ఇంజనీర్ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**హుజూర్ నగర్ టౌన్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వ హించిన పరిశుభ్రత పారిశుద్ధ్య కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ లతో కలిసి పాల్గొ ని అనంతరం ఆయన మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనము ఆరోగ్యంగా ఉంటామని తెలి పారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారి శుద్ధ్య సిబ్బంది, చెత్త వాహనాలకు ఇవ్వాలని పచ్చదనం పరిశుభ్రతకు కృషి చేయాలి అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీ ల్లో చెత్త తొల గింపు, డ్రైనేజీలు, రోడ్లను శుభ్రంగా ఉంచడం లాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. హుజూర్ నగర్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు ఐక్యంగా కలిసి పని చేయాలని అన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు వెళ్లి భోజనాల హాల్, త్రాగు నీరు, టాయిలెట్స్ వంటశాలను ప్రత్యే కంగా పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠం చదివించి మ్యాథ్స్ మెలకువలను పరిశీలించారు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. స్కూల్ ఆవరణలో శిధి లావస్థలో ఉన్న గదులను వాటి వివ రాలను అడిగి తెలుసుకుని వెంటనే అలాంటి గదులను తొలగించి, చదును చేసి శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ కవిత, ప్రధానోపా ధ్యాయులు నర్సిరెడ్డి, పిడి జనార్దన్ రెడ్డి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యా యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యం, ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్



**మేళ్ళచెరువు మార్చి 17 ప్రభాతవార్త:** స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఉచిత మేఘా వైద్యశిబిరమును జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పరిశీలించారు. ఈ సంధర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఉన్నతస్థాయి వైద్యబృంధంచే అందిస్తున్న ఉచిత వైద్యమును, ఉచిత మందులను ప్రజలంతా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేఘా వైద్యశిబిరమును సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరములో డిప్యూటి డి.యం.హెచ్.ఓ. మాధవకుమార్ ప్రత్యేక వైద్యనిపుణులు 6గురు సీనియర్ వైద్యులు మండల వైద్యాధికారి సుధాకర్ నాయక్తో పాటు వైద్యసిబ్బంది పలుశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, అధికసంఖ్యలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం



మేళ్ళచెరువు మార్చి 17 ప్రభాతవార్త:

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో మంగళవారం మాసశివరాత్రి సందర్భముగా శివపార్వతుల కళ్యాణమహోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, శివపార్వతులకు పలు రకాల పూలతో అలంకరణ, పట్టువస్త్రాలసమర్పణ, జీలకరబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, గుడిసేవలు, దైవనామస్మరణభజనలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెంఢ్లి లచ్చయ్య, కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేష్ శర్మ, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలి

నేరేడుచర్ల మార్చి17 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం బిజెపీ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సురిగి సైదులు, పురపాలకలో మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజుకు వినతి పత్రాలనుఅందజేశారు. ఈ సందర్భంగా బిజెపీ పట్టణాధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, మండలాధ్యక్షుడు చింతకుంట్ల రాజేష్ రెడ్డిలు మాట్లాడుతూ రైతు భరోసా, మహిళలకు ప్రతి నెల రూ.2500, గ్యాస్ సబ్సిడీ, ఆసరా పెన్షన్ల పెంపు, ఉచిత గృహ విద్యుత్తో పాటు పెన్షన్, ఉద్యోగాల భర్తీ వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, జగతయ్య, లక్ష్మి, హిందూజ, నారాయణ రెడ్డి, సైదులు నాగిరెడ్డి, వినయ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయికి విద్యార్థులు ఎంపిక

నేరేడుచర్లమార్చి 17 ప్రభాతవార్త



క్రీడా పాఠశాలలో 202627 సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో ఎంపికను నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిబాలు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బి. మధు, పిజికల్ డైరెక్టర్ యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన 2వ వార్డు కౌన్సిలర్



**నేరేడుచర్ల మార్చి 17 ప్రభాతవార్త** ఉగాది, రంజాన్ పండగల పర్వదినాల సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని రెండవ వార్డు కౌన్సిలర్ యారవలక్ష్మీ శ్రీనివాస్ మంగళవారం ఆ వార్డులోని మహిళలకు మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డిలతో కలిసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలీం, నాయకులు యారవ శ్రీనివాస్, అలక శ్రవణ్ రెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, కత్తి శ్రీనివాస రెడ్డి, వినోద్, సతీష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మొల్లగూడెం ఉచిత టీకాల పంపిణి

**రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**

రాజపేట మండలం మల్లగూడెం గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మంగళవారం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని అన్నారు . గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని ,ఆవుల్లో గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు, ఆవులు ఈడ్చుకు పోవడం,పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థం తగ్గిపోవడం జరుగుతుందన్నారు . వేసవికాలంలో పాడి పశువులు బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన వడదెబ్బకు గురై అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని వలన మేత తీసుకోవడం తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం,శరీర ఉష్ణోగ్రత అధికమై అనగా 105 డిగ్రీ ఫారెన్ హిట్ వరకు పెరిగే అవకాశం ఉండ్నడ వలన రైతు సోదరులందరూ పాడిపశువులను ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల మధ్యలో పచ్చిమేత,ఎండు మేత,దాన ఖనిజలవణ మిశ్రమం ఇవ్వాలన్నారు . అదేవిధంగా ప్రతిపాడి పశువుకు 70 నుంచి 100 లీటర్ల మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు . పశువుల షెడ్డులో లేదా పశువుల పాకలో ఫ్యాన్లు గాని ఫాగర్స్ గాని అమర్చాలి. షెడ్డు పైన రేకులకు తెల్లని రంగు గల పెయింట్ వేయాలని లేదా ఎండు చొప్ప,జనుముగాని ఎండిన వరిగడ్డి గాని రేకుల మీద పరచాలని, దీనివలన కొంతవరకు చల్లదనం షెడ్ లోపల ఏర్పడుతుందన్నారు , అదేవిధంగా షెడ్డు చుట్టుపక్కల పచ్చని చెట్లు నాటినట్లయితే వేసే కాలంలో పెరిగే ఉష్ణోగ్రతల నుంచి వడదెబ్బ నుంచి పాడిపశువులను రక్షించుకోవచ్చునని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం చంద్రారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో మల్లగూడెం పాల ఉత్పతిదారుల సహకార సంఘము, చైర్మన్,సర్పంచ్ జన్నెపల్లి బాలరాజురెడ్డి, పశు వైద్య సిబ్బంది కల్నే రవి, సిద్దులు, తిప్పర్తి శ్రీకాంత్, గోపాలమిత్రులు బర్మ రాంచందర్ పాల్గొన్నారు.




## ఈనెల 23 నుంచి 2 విడతలుగా వార్డు సభ్యులకు శిక్షణ

**రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**

ఈనెల 23వ తేదీ నుండి రాజపేట మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు రెండు గ్రూపులు విభజించి ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీ ఓ ఆవుల కిషన్ చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ రాజాపేట ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో 206 మంది వార్డు సభ్యులకు శిక్షణ ఉంటుందన్నారు. 103 మందికి చొప్పున రెండు గ్రూపులుగా విభజించి ఐదు రోజుల శిక్షణ ఉంటుందన్నారు.

**మండలంలో 2002 నిషేధిత నివాస గృహాలు..**

**.. 18 రెవెన్యూ గ్రామాలలో ఆందోళన చెందుతున్న నివాసితులు.**

**.... అపోహలు వద్దంటున్న రెవెన్యూ అధికారులు...**

**. రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలలో ని 2002 నివాసిత గృహాలను నిషేధిత జాబితాలో రెవెన్యూ అధికారులు చేర్చారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధిత నివాసితులు ఆందోళన చెందుతున్నారు. బసంతాపురం 124, బొందుగుల 71, బూరుగుపల్లి 64, చల్లూరు 140, దూది వెంకటాపురం 68, జాల 95, కాల్వపల్లి 56, కుర్రారం 61, లక్ష్మక్క పల్లి 48, నరసాపురం 115, నమిల 187, పాముకుంట 179, పారుపల్లి 92, రఘునాథపురం 239, రాజాపేట 77, రేణిగుంట 133, సింగారం 129, సోమవారం 124 ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చారు. కాగా ఈ విషయంపై ఆర్డిఓ కృష్ణారెడ్డి సోషల్ మీడియా ద్వారా సమాచారం ఇస్తూ ఆందోళన చెందవద్దని చెప్పారు. సోషల్ మీడియాలో ఆర్డీవో పోస్ట్ చేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఏమిటీ 22ఏ చట్టం?రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం.. ప్రభుత్వ భూముల అక్రమ విక్రయాలను అడ్డుకోవడమే దీని ప్రధాన లక్ష్యం. అసైన్డ్ భూములు, భూదాన్, ఇనామ్, వక్స్, దేవాదాయ భూములతో పాటు చెరువులు, అటవీ భూములు, రోడ్లు, శ్మశానాలను ఇందులో చేరుస్తారు. ఈ జాబితాలో ఉన్న భూములపై జరిగే ఎలాంటి రిజిస్ట్రేషన్ అయినా చట్టపరంగా చెల్లదు. రిజిస్ట్రేషన్ చేయవద్దని ఇప్పటికే జిల్లా యంత్రాంగం రిజిస్ట్రేషన్ శాఖకు వివరాలను అందించింది. పొరపాటున రిజిస్ట్రేషన్ జరిగినా కోర్టులు వాటిని రద్దు చేస్తాయిఆందోళన వద్దు 22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదు. ఎవరి ఇళ్లను తొలగించరు, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదు. చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోతాయి.తప్పుడు ప్రచారం, వదంతులను నమ్మొద్దు మాలి కృష్ణారెడ్డి, ఆర్. డి. ఓ . భువనగిరి.... కాగా ఇట్టి విషయం రాజకీయంగా మారి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు నిషేధిత జాబితాలో ఉన్న వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా, ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు మాత్రం సంబంధిత ఇండ్ల ప్రజల పక్షాన నిలబడతామని అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి:

**రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**

మతసామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజాపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం హిందూ సోదరుల తో కలిసి పీస్ కమిటీ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సై లింగారెడ్డి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట పట్టణంలో సివిల్ సప్లై అధికారుల దాడులు

**యాదగిరిగుట్ట మార్చు 17 (ప్రభాతవార్త ):**



యాదగిరిగుట్ట పట్టణంలో గత కొన్ని రోజులుగా సివిల్ సప్లై అధికారులు హోటళ్లపై సెంటర్లపై తనిఖీలు చేపట్టారు ఈ తనిఖీలలో సుమారు 18 సిలిండర్ లను కనుక్కొని వాటిని స్వాధీనం చేసుకున్నారు అంతర్జాతీయ రెండు దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్న నేపద్యంలో రాష్ట్రవ్యాప్తంగా గృహోప అవసరాలకు అనుగుణంగా డొమెస్టిక్ గ్యాస్ ను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో డొమెస్టిక్ గ్యాస్ ను ఉపయోగి స్తున్న హోటళ్లకు సివిల్ సప్లై అధికారులు నోటీసులు జారీ చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకు న్నారు. నిజానికి కమర్షియల్ గ్యాస్ ను ఉపయోగించాల్సి న హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తదితర వ్యాపార సంస్థలు డొమెస్టిక్ గ్యాస్ ను ఉపయోగించడం పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇందన కొరత ఉన్న ఈ సమయం లో ఎటువంటి వ్యాపార సంస్థల కు ఎక్కడినుండి ఈ గ్యాస్ సిలిండర్ వస్తున్నాయని ఆరా తీస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా కొన్ని కొన్ని దుకాణాల సైతం గ్యాస్ సిలిండలను దాచిపెడు తున్నారని అధికారులకు సమాచారం రావడంతో ఈ తనిఖీలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## క్రీడా పాఠశాలల ఎంపికలను ప్రారంభించిన ఎంఈఓ



**ఆలేరు, మార్చి 17, ప్రభాతవార్త :**

ఆలేరు మండలానికి సంబంధించిన క్రీడా పాఠశాలల ఎంపికలు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికలను ఆలేరు మండల విద్యా అధికారి (ఎంఈఓ) ఎర్ర లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. మండలంలోని మొత్తం 42 మంది బాలబాలికలు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్, కవిత, రీటా, వసంత కుమారి, నాగలక్ష్మి, పూల నాగయ్య, చిట్టిబాబు, తిరుపతి రెడ్డి, దశమంత రెడ్డి, సుదర్శన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు, 22 ఏ జీవో రద్దు చేయాలని ధర్నా



**రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ 22 ఏ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రాజపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ కోయ మధు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీరు రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించాలి



**ఆలేరు, మార్చి 17, ప్రభాతవార్త :**

ఆహార ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించి తినడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆలేరు మండలం గుండ్లగూడెం రైతు వేదికలో మంతపురి గ్రామ రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, తమ ఇంటి అవసరాలకు సరిపడే ఆహార ఉత్పత్తులను ప్రకృతి పద్ధతిలోనే పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి రాజ నరేందర్, మంతపురి సర్పంచ్ సతీష్ రెడ్డి, గుండ్లగూడెం సర్పంచ్ మంజుల, ఉప సర్పంచ్ స్వామి,పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, కర్రే ఎల్లయ్య,పల్లె నర్సయ్య, రాజాలు,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు కృషి సఖీలు తదితరులు పాల్గొన్నారు.

## మేర యువ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, మార్చి 17, ప్రభాతవార్త :**



మేర యువ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ అన్నారు. మంగళవారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని మొదటి వార్డు సంతోష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మేర యువ భారత్ నల్గొండకు స్పోర్ట్స్ మెటీరియల్ కోసం దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేర యువ భారత్ నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్ డెవలప్మెంట్ కార్యక్రమాల్లో పాల్గొని యువత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోట్ల రంజిత్‌తో పాటు సభ్యులు వంశీ, సుకృత్, ఎస్కే మహమూద్, శ్రీకాంత్, శివ ప్రసాద్, సాగర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**తిరుమలగిరి మార్చి 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలి లో ప్రజాపాలన ప్రగతి ప్రణామములు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలో రోడ్ల వెంట ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పరిశుద్ధ కార్మికులకు చెప్పారు సిసి రోడ్లు డ్రైనేజీలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు పరిషరాలు పరిశుభ్రంగా లేకపోతే విష జనాలు వస్తాయని వాటి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ మరియు 15వ వార్డు కౌన్సిలర్లు పత్తేపురం త్రిశూల్ యాకూబ్ నాయక్ నరేష్ నాగరాజు సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన ధరలకు నిరసనగా సీపీఐ ధర్నా

**సూర్యాపేట టౌన్ మార్చి 17 ప్రభాతవార్త:**

ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో ఉంచుకునేందుకు అమెరికా అధ్యక్షులు డోనల్డ్ ట్రంప్ మూడో ప్రపంచ యుద్ధానికి కుట్రలు చేస్తున్నాడని యుద్ధాన్ని వెంటనే నిలిపి వేసి ప్రపంచ శాంతిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇరాన్పై అమెరికా యుద్ధంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రాఘవాప్లాజా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయిల్ సంస్థలను తన వశం చేసుకునేందుకు ట్రంప్ యుద్ధానికి తెరలేపాడన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ స్వార్ధంతో చేసే స్వార్థపూరిత ఆలోచనలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు. నేడు జరుగుతున్న యుద్ధంలో లక్షలాది మంది మరణిస్తున్నారని ఎంతో మంచి చిన్నారులు మరణించడమే కాకుండా క్షతగాత్రులుగా, వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసన తెలపాల్సిన అవసరముందన్నారు. యుద్ధంపై మన దేశ ప్రధాని మోదీ నోరు మెదపకనే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. తక్షణమే మోదీ నోరు విప్పి ప్రపంచశాంతిని కాపాడాలన్నారు. దేశ వ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేటలో యుద్ధానికి వ్యతిరేకంగా పెంచిన ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు రేగటి లింగయ్య, ఎండి పాషా, పోదిల వెంకటమ్మ, దేశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, అయితగాని కామేష్, రెడ్డి మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యం చేరాలి

**.సూర్యాపేట టౌన్, మార్చి 17, ప్రభాతవార్త**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల సిఎంఆర్ షాపింగ్ మాల్ ఉద్యోగులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేసిన పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భద్రతా అంశాల గురించి పోలీస్ శాఖ వివరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు దీనిలో భాగంగానే రోడ్ భద్రత పట్ల అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులను ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## కేజీబీవీ అర్వపల్లిలో తహసీల్దార్ తనిఖీలు



**జాజిరెడ్డిగూడెం మార్చి 17 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)ను తహసీల్దార్ శ్రీకాంత్ సందర్శించి పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రమైన వాతావరణం కొనసాగించాలని సూచనలు జారీ చేశారు. అలాగే స్టోర్‌రూమ్‌లో ఉన్న ఆహార నిల్వలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా 10వ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల పరిస్థితి, అవసరాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జలంధర్ రావు, వెంకట్ రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**జాజిరెడ్డిగూడెం మార్చి 17 (ప్రభాత వార్త):**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బింగి కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని, వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అశోక్, నవీన్ రెడ్డి, ఉపసర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, వార్డు సభ్యులు బొల్లం సైదులు, గోళ్ళ వేణు, వల్లలా ఖాజ, ఎల్మకంటి యాదగిరి, మండల ప్రవీణ్, విజయ వెంకటేశ్వర్లు, అయ్యన్న పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది నాగయ్య, బీముడు, రామూర్తి, వీరయ్య, సతీష్, శ్రీరాములు, సోమనర్సమ్మతో పాటు గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఎల్లమ్మ పండుగలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిది



**..సూర్యాపేట,మార్చిబ్17 (ప్రభాత వార్త)**

: సూర్యాపేట మండల పరిధిలోని భాషనాయక్ తండా, ద్వారాకానగర్ కాలనీలో తెలంగాణ యువజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కలి నాగరాజు యాదవ్ నివాసంలో మంగళవారం జరిగిన ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం మాట్లాడిన సంతోష్ రెడ్డి, బహుజన ప్రజల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తెలంగాణ ప్రజలను సుఖ సంతోషాలతో కాపాడుతుందని అన్నారు. ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన నాగరాజు యాదవ్ కుటుంబాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం నాయకులు దుబని లింగన్న, నేనావత్ సాయి, జక్కలి గోపి యాదవ్, తోడుసు సైదులు యాదవ్, మహేష్ యాదవ్, ఉప్పల నరేష్, జడిగల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యాలయ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలి.

**సూర్యాపేట, మార్చి 17, ప్రభాతవార్త:**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మదిరంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని, ఫైల్స్, ఫర్నిచర్ క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని పనికిరాని ఫర్నిచర్ ను డిస్పోజల్ చేసుకోవాలని , అలాగే రన్నింగ్ ఫైల్స్ ను, క్లోజింగ్ ఫైల్స్ ను వేర్వేరుగా పెట్టుకోవాలని, ప్రతి ఫైలును ఈ ఆఫీసులో పంపాలని, ప్రతి కార్యాలయంలో ఇన్ వార్డు , అవుట్ వార్డు రిజిస్టర్లు , పిఆర్ రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాలని హాజరు పట్టికలో సంతకం చేసిన తర్వాత సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు కదలికల రిజిస్టర్ లో సంతకం పెట్టి వెళ్లాలని, సిబ్బంది కార్యాలయమునకు హాజరు కాకపోయినాచో తప్పనిసరిగా సెలవు దరఖాస్తు సమర్పించాలని, లేనిచో అధికారి పూర్తి బాధ్యత తీసుకోవాలని, ప్రతి సెక్షన్లో పెండింగ్ పనులు ఉండకూడదని, ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని, ప్రజావాణి దరఖాస్తులను కూడ పెండింగ్ ఉంచకుండ పరిష్కరించాలని ప్రతి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని విధిగా పేస్ అటెండెన్స్ యాప్ లో హాజరు నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఈ సమీక్షా సమావేశం లో అన్ని కార్యాలయ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అంటే ఆదిపరాశక్తి

**చౌటుప్పల్, మార్చి 17, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో వేల మంది పోటీపడ్డ దేవుడు మీకే అవకాశం ఇచ్చారు, దానిని సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మహిళ అంటే ఆదిపరాశక్తి అని, మహిళా కౌన్సిలర్లు తమశక్తితో మున్సిపాలిటీలోని అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్షీ మ్మ దంపతులు ఛాంబర్ లోని చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి అభినందిస్తూ ఆశీర్వదించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లక్షి మ్మ దంపతులకు వేదమంత్రాలతో, పూర్ణకుంభంతో పండితులు, పాలకవర్గం సభ్యులు స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, నూతన పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా తరలివెల్లి లక్కారం ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మున్సిపల్ నూతన పాలకవర్గం కృతజ్ఞత అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజగోపాల్ రెడ్డి పడిన కష్టాన్ని వివరిస్తూ... చౌటుప్పల్ మున్సిపాలిటీలో చాలామంది మహిళలు గెలిచారని, మహిళా అంటే ఆదిపరాశక్తి అని, అత్యంత శక్తివంతురాలని, ఆ శక్తి తో ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో వున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిచేసి చూపించాలన్నారు. వేలమంది పోటీపడితే మీకు మాత్రమే దేవుడు అవకాశాన్ని కల్పించాడని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ గెలుపులో సమన్వయంతో పనిచేసిన ప్రతి ఒక నాయకునికి కార్యకర్తకి కృతజ్ఞతలు తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులకు నా పూర్తి సహకారం ఉంటుందని, ఓడిపోయినంత మాత్రాన కుంగిపోవద్దని, ప్రజాక్షేత్రంలో గెలుపోటములు సహజమని, అందరం కలిసి ఈ ప్రాంతాన్ని



అభివృద్ధి చేసుకోవాలన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో భూమి కాలుష్యం, నీటి కాలుష్యం, వాయ కాలుష్యం ఎక్కువవుతోందన్నారు. చౌటుప్పల్ పట్టణంలో అనధికారిక లెక్కల కంటే ఎక్కువగా లక్ష జనాభా ఉందని, ఈ జనాభా కి సరిపడా మోలిక వసతుల కల్పన జరగాలని, అవుటర్ సమీపంలో ఉండడమే కాకుండా రీజినల్ రింగ్ రోడ్ తో పాటు రీజనల్ రింగ్ రైలు కూడా వస్తుందని, రాబోయే కాలంలో చౌటుప్పల్ కీలక ప్రాంతంగా మారనుందన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక దూర దృష్టితో తీసుకున్న నిర్ణయమని, కులాలతో రాజకీయం చేసేవారు కొంతకాలమే ఉంటారు, కానీ మానవత్వంతో పని చేసే వారే ప్రజల్లో చెరగని ముద్ర వేస్తారని, రాజగోపాల్ రెడ్డి అంటేనే అందరి మనిషి అన్నారు. అధికారాన్ని పదవిని ఒక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోసిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, దేప రమ్య రాజు, పిల్లలమర్రి మధుసూదన్, ఎండి హన్ను, బత్తుల వాణి విప్లవ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, చింతల మహేశ్వరి సాయిలు తో పాటు పలువురు నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

తుంగతుర్తి. మార్చి 17., ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు కేవలం ఆహారాన్ని పంచుకోవడమే కాదు దానితోపాటు ప్రేమ మరియు మతసామరస్యాన్ని పంచుకోవడమే ఇఫ్తార్ విందు ముఖ్య ఉద్దేశమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు, మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు తో పాటు రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు ఉపవాస దీక్షలో అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా ప్రేమ ఆత్మీయత పెరుగుతాయని అన్నారు ఇది ఒక్క ముస్లిం సోదరులే కాకుండా ఇతర మతాలవారు కూడా పాల్గొనే గొప్ప సామాజిక సాంస్కృతిక సాంప్రదాయమని అన్నారు, ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసం ఎంతో ముఖ్యమని వారు ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరు లకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు, ఉపవాసం ఒక కఠినమైన ఉపవాసం తర్వాత తీసుకునేదే ఇఫ్తార్ విందు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య ఆర్ఐ



మణికుమార్, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, తిరుమల ప్రగడ కిషన్ రావు, ప్రవీణ్ రెడ్డి, ఉప్పుల రాంబాబు, కొండరాజు, పరశురాములు, మజీద్ నూర్ కమిటీ అధ్యక్షులు ఎండి జాన్, ఉపాధ్యక్షులు ఎస్కే లాలు, యూత్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె నజీర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్, కార్యదర్శి ఎస్కే కరీం, సభ్యులు నజీర్, శాలం, సిద్దిక్, సమీర్ , మెహబూబలి, పజులుద్దీన్, మోజిన్ ఎస్కే అలీ సాబ్, నాయకులు ఉస్మాన్, అక్రమ్, వహీద్, అఫ్జల్, నబి, ఎస్కే జానీ మియా, యాకూబలి, షరీఫ్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**సూర్యాపేట ,టౌన్ మార్చి 17, ప్రభాతవార్త:**

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ మదీనా మసీద్ వద్ద ముస్లింలకు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని రోజా విరమించే సాయంత్రపు భోజనాన్ని ఇఫ్తార్ విందు అంటారని, ఇది ఖర్జూరాలు, నీరు లేదా పండ్లతో మొదలై సాంప్రదాయ వంటకాలతో కూడిన రుచికరమైన విందుగా మారుతుందన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు సమాజంతో కలిసి భోజనం చేయడం, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొండపల్లి



దిలీప్ రెడ్డి, కౌన్సిలర్ జహీర్, పి ఆర్ టి యు నాయకులు బోలికొండ కోటయ్య, కందుకూరి శివశంకర్, పప్పు వీరబాబు, చింతరెడ్డి రామలింగారెడ్డి, కొనతం వెంకటరెడ్డి, దండుగుల ఎల్లయ్య, అల్లరి సత్యనారాయణ, శంకర్ ప్రసాద్, ఎంఈఓ సలీం షరీఫ్, జమాల్ షరీఫ్, కలీం అహ్మద్ ఖాన్, షేక్ బషీర్, జహీర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎల్లమ్మ మునిరాజుల కళ్యాణ మహోత్సవం

**బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు లో గల మల్లన్న దేవాలయంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి ఎల్లమ్మ మునిరాజుల కళ్యాణ మహోత్సవ సందర్భంగా మంగళవారం ఎల్లమ్మ మునిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరావుగా వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం పంజాల నందిని శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్లమ్మ మునిరాజుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల అశోక్, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్ వార్డు సభ్యులు దేవరుప్పుల పృథ్వీరాజ్, పంజాల మహేష్ గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, లోకదాస్ ఉప్పలయ్య, గోరుకంటి శివకుమార్, నరేష్ యాదవ్, టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## సంగెం నుంచి హైదరాబాద్ కు బస్ సర్వీస్ ప్రారంభం



**తుంగతుర్తి . మార్చి 17. ( ప్రభాతవార్త:**

పరిధిలోని సంగెం గ్రామం నుంచి హైదరాబాదుకు బస్సు సర్వీసును సర్పంచ్ మల్లేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సర్వీస్ హైదరాబాదు నుండి మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై నైట్ హాల్ట్ సంగెం గ్రామంలో చేస్తుంది. అలాగే ఉదయం సంగెం లో 4.30 నిమిషాలకు ప్రారంభమై తుంగతుర్తి మీదుగా దిల్ సుఖ నగర్ మీదుగా హైదరాబాద్ కు చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలమ్మ, తురక రాజు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ అమలులో ప్రభుత్వం విఫలం



**బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలులో విఫలమైనదని బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి విఫలమైందని అన్నారు. రైతులకు రైతు భరోసా, నిరుద్యోగి బృతి, వృద్ధాప్యం వితంతు దివ్యాంగులకు పింఛన్ల పెంపు చేయలేదని అన్నారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి పసులాది రామచందర్, మండల కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కోశాధికారి పాదం గణేష్, భూత్ అధ్యక్షుడు కొరిమిండ్ల భాస్కర్ గౌడ్, నకిర్త శ్రీకాంత్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతే కుమార్, ఎల్లసాని శ్రీకాంత్ యాదవ్, బొమ్మ గోని విశ్వనాథం గౌడ్, శివకుమార్ గౌడ్, అశ్విని మణికంఠ, సందీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## పండుగలను స్నేహపూరిత వాతావరణం లో జరుపుకోవాలి

**రామన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త**

పండుగలను కులాలకు, మతాలకు అతీతంగా స్నేహపూరిత వాతావరణం లో జరుపుకోవాలని స్థానిక ఎస్సై డి .నాగరాజు సూచించారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి కమిటీ సభ్యులు పర్యవేక్షి ంచాలని, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సమావేశంలో రామన్నపేట సర్పంచ్ గరికే సత్యనారాయణ ఎండి అన్వర్, జనంపల్లి మాజీ సర్పంచ్ పోషబోయిన మల్లేశం కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎ.ఎస్సై సురేందర్రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో సి.సి. రోడ్లకు 55 లక్షల నిధులు

మేళ్ళచెరువు మార్చి 17 ప్రభాతవార్త:
మండలంలోని 9గ్రామాలలో పురవీధులకు సి.సి.రోడ్లు వేసేందుకు ఉపాధిహామీ నిధుల నుంచి 55 లక్షల రూపాయలు మంజూరయ్యాయని మంగళవారం యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్‌అలీ పంచాయితీరాజ్ ఎ.ఇ. చింతలచెరువు గోపి తెలిపారు. కందిబండ గ్రామపురవీధులకు 10లక్షలు, వేపలమాధారం 10లక్షలు, వెంకటరామాపురం 5లక్షలు, రేవూరు 5లక్షలు, యర్రగట్టుతండ 5లక్షలు, జగ్గుతండ 5లక్షలు, యతీరాజాపురంతండ 5లక్షలు, మంగళికుంటతండ 5లక్షలు, రామాంజనేయ తండ 5లక్షల రూపాయల ఉపాధిహామీనిధులతో పురవీధులలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు సిద్ధముగా ఉన్నాయని తెలిపారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలంటూ సిపిఐ ధర్నా

ప్రపంచ శాంతిని పరిరక్షించాలి పోకల

**గరిడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** యుద్ధం పేరుతో పెంచుతున్న గ్యాస్ ధరలను వెంటనే తగ్గించా లంటే మండల సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని పరిరక్షించేందుకు అన్ని దేశాలు ముందుకు రావాలని ఆయన కోరారు. సామ్రాజ్యవాద అహంకారంతో ఇరాన్ దేశంపై అక్రమంగా అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని కోరారు. అమెరికా, ఇజ్రాయిల్ ఇరుదేశాలు ఇరాన్ తో పాటు అరబ్ దేశాల్లోని గ్యాస్, ఆయిల్, ముడిచములను కాజేయాలని దురుద్దేశంతో అక్రమంగా చేస్తున్న జాత్యహంకార చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ యుద్ధంతో గ్యాస్ ధరలను పెంచడానికి వ్యతిరేకిస్తూ ఈ ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పెంచిన ధరలను తగ్గించడమే కాకుండా బ్లాక్ మార్కెట్టును అరికట్టాలని గ్యాస్ కొరతను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో నెలకొన్న పరిస్థితికి బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా ప్రపంచ నియంతగా



వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కోసం అనుసరిస్తున్న విధానాలు ప్రపంచ శాంతికి భంగం కలిగే విధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణం అవుతున్నారని అయినప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను పల్లె మాట అనకుండా, మన దేశం ఎవరి దగ్గర చమురు కొనాలన్నా అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం సరైనది కాదన్నారు. అమెరికాకు దాసోహమై దేశ సార్వభౌమత్వాన్ని మంటగలిపారని విమర్శించారు. యుద్ధం జరిగిన కూడా భారతదేశం వద్ద గ్యాస్, పెట్రోల్ నిల్వలు ఉన్నాయంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి ఇప్పుడు ఒక్కసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి 60 రూపాయలకు పెంచడం, వ్యాపార వినియోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉండటంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇది పూర్తిగా ప్రధాని మోడీ ప్రభుత్వ బాధ్యతారహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ లను అరికట్టాలని ఆయన కోరారు. అనంతరం తహసిల్దార్ ప్రవంతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ నబి సాబ్, ప్రధాని సైదులు, పంగ గోవిందు, పంగ సైదులు, రవి, సైదులు, కాశయ్య, చిక్కుళ్ళ శేషగిరి, చందాల నగేష్, పిట్ట మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జాగృతి కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల మార్చి 17 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామ అంబేద్కర్ జాగృతి సంఘం మంగళవారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు అధ్యక్షులుగా మచ్చ భిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా మచ్చ వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా మచ్చ గోపాల్, కోశాధికారిగా ఒగ్గు వీరబాబు, సహాయ కార్య దర్శిగా ఆరే చిన్న సైదులు,కార్యవర్గ సభ్యులు గవిత్రం లక్ష్మణ్,రెడపంగ ముత్తయ్య, మచ్చ కరుణాకర్, మచ్చ వెంకన్న, మచ్చ ఏడుకొండలు, చిత్రం వసుంధర్, వాట్యాల భార్గవ్, మచ్చా మహేష్, ఆరే అశోక్. గౌరవ సలహాదారులుగ మచ్చ అబ్రహం, మచ్చ పాపులు, మదుపు దేవయ్య, మచ్చ యేసయ్య లు ఎన్నికయ్యారు

## శ్రీ కోదండ రామాలయ వాహనాల స్టిక్కర్ల ఆవిష్కరణ

నేరేడుచర్ల మార్చి 17 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయ ఆవరణలో మంగళవారం కోదండ రాముడి చిత్రంతో కూడిన వాహనాల స్టిక్కర్లను ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రజలందరి ద్విచక్ర వాహనాలతో పాటు కార్ల కు, గృహాల డోర్లకు అంటించుకునే విధంగా స్టిక్కర్లు తయారుచేసి పంపిణీ చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్త రాచకొండ నాగ మాధవ్ లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజఆలయ కమిటీ సభ్యులు పులిజాల రమణారావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, గోళ్ళ సుధాకర్, సరికొప్పుల నాగేశ్వర రావు, తాటికొండ నర్సిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి,మా శెట్టి సైదయ్య కాంపెల్లి నారాయణరెడ్డి కాంపెల్లి నర్సిరెడ్డి, నాగండ్ల వెంకటేశ్వర్రావు, కొణతం నారాయణరెడ్డి, కొణతం వెంకటరెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి నిమ్మగడ్డ సుబ్బారావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వల్లూరు మోహన్ రావు, సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రోజు కనకదుర్గ దేవాలయంలో పంచాంగ శ్రవణం.

**మఠంపల్లి. మార్చి 17 ప్రభాతవార్త.** మఠంపల్లి మండల కేంద్రంలోని దుర్గా నగర్ లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవాలయ అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ది 1903 2026 న అనగా గురువారం ఉగాది పర్వదినం రోజున ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో తెలుగు సంవత్సరాది సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించబడుతుందని అనంతరం ఉగాది పచ్చడి వితరణ తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమం ఉంటుంది కావున గ్రామ, మరియు మండల వ్యాప్తంగా ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని కనకదుర్గ అమ్మవారి కటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## పంచాయితీ కార్మికుల అరెస్టులు అన్యాయం

గరిడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.18,000 అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం అన్యాయమని సిఐటియూ జిల్లా నాయకుడు షేక్ యాకోబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో సెక్రటేరియట్ కు వెళ్లున్న గ్రామ పంచాయితీ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో గోపగాని సత్యనారాయణ, సూదిరెడ్డి నర్సిరెడ్డి, రావుల వెంకన్న, బొంత వెంకట్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 17 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో బహిరంగ వేలం

హుజూర్‌నగర్ రూరల్ ,మార్చి 17,ప్రభాత వార్త
మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఒక సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి ,కొబ్బరి చిప్పలు సేకరించు కొనేందుకు మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. బూరుగడ్డ గ్రామానికి చెందిన కీర్తి నరసయ్య కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కును రూ.22 వేలకు, హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కొత్త ప్రవీణ్ గుప్త కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కును రూ.13 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు, ఎరగాని భిక్షం, యరగాని సతీష్, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య, శంకర్, గురవయ్య, కిరణ్, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎం ఏ . ఘని పదోన్నతి వీడ్కోలు.

హుజూర్ నగర్ టౌన్, మార్చి 17, ప్రభాత వార్త:



హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సెక్రటరీ గ్రేడ్2 గా పనిచేస్తున్న ఎం ఏ ఘని పదోన్నతి పొంది, గ్రేడ్1 సెక్రటరీగా మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ అయ్యారు ఈ సందర్భం గా మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయనకు మార్కెట్ కమిటీ, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలలతో సన్మాన కార్య క్రమం నిర్వహించిఆత్మీయ వీడ్కోలు పలికి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్‌ముఖ్ రాధికా అరుణ్ కుమా ర్,మార్కెట్ కార్యదర్శి ఆర్. సంతోష్ కుమార్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, సూపర్‌వైజర్ ఏ. నవీన్ కుమార్, డి ఇ ఓ ఎం. సుధాకర్ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరం

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**46 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్తప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 46 మంది లబ్ధిదారులకు రూ. 46,05,336 లు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటొకటిగా అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజగోపాల్



రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రానున్న వేసవిలో త్రాగునీటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటేయ్య, మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ఆర్డీవో వెలమ శేఖర్ రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, నియోజకవర్గం ఎన్నికల ఇంఛార్జి పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి పరాకాష్ట..

**మోత్కూరు మార్చి 17 ప్రభాతవార్త:**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ నిర్వహణ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోంది. కనీసం ట్యాంకుపై మూతలు కూడా లేకపోవడంతో, ఆ నీరు కాస్తా కలుషితమవుతుంది. చెత్తా చెదారంతో అక్కడి పరిసరాల పరిస్థితిని దారుణంగా మార్చాయి.ఈ ట్యాంకు రక్షణ వలయం కూడా లేకపోవడంతో చిన్నారులకు ప్రాణాపాయ పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి. స్లాబ్ విరిగిపోయి తుప్పు పట్టి సంవత్సరాలు అయినా సరి చేశారన్న దాఖలాలు కనిపించడం లేదు. చుట్టుపక్కల ఉన్న చెట్ల ఆకులు, కాయలు నేరుగా ట్యాంకులో పడి నీరు కుళ్లిపోతోంది. మరోవైపు గత రెండు మూడు నెలలుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల కారణంగా వెలువడుతున్న విపరీతమైన దుమ్ము, ధూళి, సిమెంట్ పొడి నేరుగా ట్యాంకులోని నీటిలో కలుస్తున్నాయి. గత కొన్ని నెలలుగా అలాంటి నీటిని సప్లై చేశారా ప్రజల ఆరోగ్యాలు అంటే పట్టింపు లేదా అని, మున్సిపాలిటీ ప్రశ్నిస్తున్నారు. ఈ అండర్ గ్రౌండ్ ట్యాంక్ నుండి అంగడి బజార్ మొత్తానికి నీటి సరఫరా కొనసాగుతుంది. కానీ రోజూ నీటి సరఫరా కోసం వచ్చే సిబ్బంది కళ్లముందే ఈ దారుణం జరుగుతున్నా, కనీసం మూత ఏర్పాటు చేయాలన్న ఇంగిత జ్ఞానం కూడా ప్రదర్శించకపోవడం గమనార్హం. ప్రతిరోజూ మోటారు ఆన్ చేసేందుకు ట్యాంక్ వద్దకు వెళ్లే సిబ్బందికి ఆ కలుషితం కనిపిస్తున్నా, పై అధికారులకు నివేదించడంలో గానీ,



ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో గానీ పూర్తిగా విఫలమయ్యారు. మున్సిపల్ అధికారుల ఈ ఉదాసీన వైఖరి వల్ల పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా ప్రచారాలు నిర్వహిస్తున్న అధికారయంత్రాంగం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలోనూ విఫలమైందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే మున్సిపాలిటీ లో ఉన్న ట్యాంకులను శుభ్రం చేయించి, పటిష్టమైన మూతలను ఏర్పాటు చేసి, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్‌ను వివరణ కోరగా, ట్యాంక్ శుభ్రపరిచే సమయంలో సిబ్బంది మూతను తెరిచినప్పుడు అది విరిగిపోయిందని తెలిపారు. త్వరలోనే ట్యాంక్‌ను పూర్తిగా శుభ్రపరిచి, కొత్త మూతను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## దళిత ఎమ్మెల్యే సామెల్ ఇంటిపై దాడి అమానుషం

**భువనగిరి రూరల్ మార్చి 17 ప్రభాతవార్త:**



దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేసి కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి చేయడం యావత్ తెలంగాణ మా దాడి చేసినట్లుగా భావిస్తున్నామని బిఎస్పి జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ అన్నారు. దళితులపై దాడిని ఖండిస్తూ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాలతో మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ మాట్లాడుతూ దళితులను అవమానించినా, దాడులు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. బండి సంజయ్ బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూసి మహేష్, రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య, ఇటిక్యాల శ్రీనివాస్, వల్లూరి యాదగిరి, కొంపెల్లి భాస్కర్, భైరపాక సురేష్, భువనగిరి మండలాధ్యక్షులు ఇటిక్యాల బాలరాజు, ఆలేరు మండల అధ్యక్షులు ముద్దేపాకకృష్ణ, ముదుగుల రామచంద్రు మాదిగ, మోత్కూర్ మండల కన్వీనర్ కూరెళ్ళ సైదులు, మండల కార్యదర్శి పల్లె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి హామీ ఇచ్చేదాకా దీక్ష విరమించేది లేదు




**రామన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త:**

స్పష్టమైన హామీ ఇచ్చేదాకా నిరవధిక దీక్షలు విరమించేది లేదని ప్రాణాలు పోయినా దీక్ష కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లల పెంటయ్య తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలోని చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంగా మంగళవారం ఆయన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని వివిధ రంగాల సంస్థలు, ప్రజల నుండి ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంగా వివేకానంద డివైన్ మోడల్ స్కూల్, డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, మండల పాత్రికేయులు,మండల మెడికల్ షాప్స్(కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్) మండల అసోసియేషన్ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ నాయకులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,పూల బండ్ల షాప్ల మహిళలు స్వచ్ఛందంగా నిరవధిక నిరాహార దీక్షలో శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారని తెలిపారుఈ కార్యక్రమంలో దీక్ష సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గొరిగె సోములు,వేముల సైదులు,శానగొండ రాము ఉన్నారు. మద్దతు తెలిపిన వారిలో వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తిరగడం మల్లికార్జున్,స్కూల్ యాజమాన్యం పిట్టల మత్స్యగిరి, మండల మెడికల్ షాప్స్ యజమాన్యం రాపోలు రమేష్,నరసింహ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మామిడి వెంకటరెడ్డి, పాల్వంచ జగతయ్య,పూల బండ్ల షాప్ మహిళలు శంకరమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని వ్యతిరేకించడంపై అర్చక సంఘం నిరసన, ధర్నా

**భువనగిరి రూరల్ మార్చి 17 ప్రభాతవార్త**



హిందూ ధర్మాన్ని కించపరుస్తూ మాట్లాడడాన్ని వ్యతిరేకిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో రాస్తారోకో,నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జోషి పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ బ్రాహ్మణులను, అర్చకులను, హిందూ ధర్మాన్ని కించపరుస్తూ గాంధీభవన్ సాక్షి గా సభలో అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని, శాసనసభ్యులుగా ఎన్నుకోబడిన వారికి అన్ని కులాలను,మతాలను గౌరవించాల్సిన బాధ్యత వారిపైన ఉన్నదని,వారు హిందూ ధర్మాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు యావత్ హిందూ సమాజం ఖండిస్తుందని, హిందువుల పైన గౌరవం లేనప్పుడు సభలకు సమావేశాలకు వారిని పిలవద్దని అన్నారు. హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేనిచో రేపు జరగబోయే ఉగాది పంచాంగ శ్రవణ వేడుకలను బహిష్కరిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్

**మోత్కూర్ రూరల్ మార్చి 17 ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను కలసి అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2005 లో యూపి (ఏ) ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని దానితో గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, కాని 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులని గణనీయంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడ తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించారు.మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత భారత్ గ్యారెంటి ఫర్ రోజ్ గారి అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ 2025 ( వీబీ జీ రామ్ జీ ) గా మార్చి బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు ఆమోదించారని విమర్శించారు. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించెందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కూలీలు కొంపల్లి వసంత, తొంట సుజాత, బాల్కు బిక్షం, ముకేర్ల జయమ్మ, వెలుగు నర్సింహా, బొడ్డు ఐలయ్య, వెలుగు శేఖర్, వెలుగు కిషోర్, ఇటికాల ఎల్లమ్మ, ముకేర్ల పద్మ, ముకేర్ల యాదయ్య, గార్ల తోపాటు 11 మందితో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళుతున్న వారితో గ్రామపంచాయతీ కార్మికుల గౌరవాధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత



తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్టును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు సోముల వెంకటేశం ,బొత్త రాములు, నాయకులు ధోనికన వెంకటేష్ యాదవ్ , బాలు యాదవ్ ,వార్డు సభ్యులు, ఆర్ ఐ జహంగీర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, కార్యాలయ సిబ్బంది, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్టి హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జనగామ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె మెనూ, స్టాక్ రిజిస్టర్ తో పాటు కిచెన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ ను వివరాలడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు అందాల్సి న ప్రతి ఒక్కటి అందించాలని, ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, షామీర్పేట గ్రామ సర్పంచ్ గణిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ కోరుకంటి



హరికిషన్ నిత్య డయాగ్నొస్టిక్ సెంటర్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జూలపల్లి పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ హరికిషన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కఠిన మైన విధుల్లో నిమగ్నమై ఉండటం వలన సాధారణ వ్యాయమానికి కూడ సమయం దొరకకపోవడం గుర్తించామన్నారు.సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పోలీసు సిబ్బందికి అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము.అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిత్య డయాగ్నొస్టిక్ యాజమాన్యానికి జూలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సనత్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో డయాగ్నొస్టిక్ సెంటర్ డాక్టర్ వెలిశాల అశోక్,మంథని మహేందర్,అడువాల తిరుపతి,రాకేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

సమగ్ర కార్యచరణ ప్రణాళిక 2025 26 సంవత్సరమునకు తెలంగాణ జిల్లా షెడ్యూలు కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మండలముకు 190 యూనిట్లకు 382 లక్షలు మంజూరు కాబడినవని, అట్టి 190 యూనిట్ల కోసం తుర్కపల్లి మండలంలోని షెడ్యూలు కులాల లోన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఈనెల 17 నుండి 24 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని పూర్తిచేసిన దరఖాస్తును అర్జీదారుడు డౌన్లోడ్ చేసుకుని సంబంధిత పత్రాలను జతపరిచి కార్యాలయంలో అందజేయాలని కోరారు. జత చేయవలసిన ధ్రువ పత్రాలు ఆన్లైన్ దరఖాస్తు ఫారం ,ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, కులం ధ్రువీకరణ పత్రము, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ యూనిట్ కోసం బోరుబావిలో నీరు కలిగి ఉన్న ధ్రువీకరణ పత్రం కు సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా జారీ చేయబడిన పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో అందజేయాలన్నారు

## విద్యుత్తు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు దరఖాస్తుల స్వీకరణ

మోటకొండూర్, మార్చి 17, ప్రభాతవార్త:

షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు, వ్యవసాయ దారులు 2025 26 ఆర్థిక సంవత్సరమునకు గాను ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకం కింద విద్యుత్తు ద్విచక్ర త్రిచక్ర వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ సంబంధిత పరికరములకు సంబంధించి అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి ఈనెల 17 నుండి 24 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎం పీ డీ వో ఇందిర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అనంతరం దరఖాస్తు ఫారంతో పాటు సంబం ధిత పత్రాలను ఎంపీ డీవో కార్యాలయంలో అందజేయాలని తెలి పారు.అభ్యర్థులు వార్షిక ఆదాయం 1,50,000 లోపు ఉండాలని రవాణా పథకాలకు 01/07/ 2025 నాటికి 21 సంవత్సరం నిండి 50 సంవత్సరాల లోపు ఉండాలని,వ్యవసాయ ఆధారిత పరికరాల కోసం 01/07/2026 నాటికి 60 సంవత్స రాలు లోపు ఉండాలని, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ పథకమునకు కనీసం 2 ఎకరాల భూమి, బోరు, బావి నీరు కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు ,రేషన్ కార్డ్ ,ఆదాయ ధ్రువీక రణ పత్రం, కుల ధ్రువీ కరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ యూనిటీ కొరకు పంచాయతీ కార్యదర్శి జారీచేసిన బోరు బావి నీటి ధృవీకరణపత్రం ,పట్టాదారు పాస్ పాస్ పుస్తకం ,వికలాంగు లై నచో సదరన్ సర్టిఫి కెట్ జతచేయాలని తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తుర్కపల్లి ,మార్చి 17 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులపై అనవసర ఆంక్షలు విధించడం అన్యాయమని అన్నారు. 22 ఏ జాబితాలో ఇండ్ల స్థలాలను చేర్చడం వల్ల సాధారణ ప్రజలు తమ ఆస్తులను వినియోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు యట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లా నర్సింహ యాదవ్, జిల్లా నాయకులు భానోత్ శత్రు నాయక్, దానబోయి సత్యనారాయణ, మోత్కుపల్లి బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి భినారం కనకయ్య, ఎదుముళ్ళ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు ఆకుల భాస్కర్, వార్డ్ మెంబర్ బత్తుల అనిల్, గుండెబోయిన మల్లేశం, ఎషబోయిన నాగరాజు, పరమేశ్, దీపక్ రెడ్డి, కసిరబోయిన గోపాల్, మహేందర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

కోదాడ టౌన్ మార్చి 17 ప్రభాతవార్త



సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోదాడ పోలీసులకు జిల్లా ఎస్పీ నర్సింహ సూచించారు. కోదాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్ను మంగళవారం తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చైతన్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాణాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు ఫిర్యాదుల వివరాలు కేసుల దర్యాప్తు కమ్యూనిటీ కార్యక్రమాలు సీసీటీవీల నిర్వహణ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. కేసులు పెండింగ్ లో ఉంచకుండా పనిచేయాలని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మూడు ఇసుక డంపులు సీజ్

అనంతగిరి మార్చి 17 ప్రభాత వార్త:



మండలంలోని పాలవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు ఇసుక డంపులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నగేష్ గుర్తించి సీజ్ చేసినట్లు మండల తహసీల్దార్ తెలిపారు. పట్టుకున్న ఇసుక సుమారు 43 ట్రిప్పుల వరకు ఉంటుందని తెలిపారు.సీజ్ చేసిన ఇసుక డంపులను గ్రామ పంచాయితీకి అప్పగించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా తహసీల్దార్ హిమ బిందు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా చేయాలని సూచించారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట మార్చ్ 17 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మంగళ వారం కావున క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో పత్ర పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి మన్యుసూక్తం పారాయణంతో పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం స్వామివారికి వాడమాలను, పట్టు వస్త్రాలను ధరింపజేశారు. వివిధ రకాల పుష్ప మాలికలతో శోభాయమానంగా అలంకారం చేసి స్వామివారికి చందనం అలంకరించారు. అనంతరం స్వామివారికి ఆంజనేయ స్వామి అష్టోత్తరంతో పూజలు నిర్వహించి హారతినిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఈ సందర్భంగా భక్తులు విష్ణు పుష్కరిణి లో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.... ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన మున్సిపల్ చైర్మన్ మల్లన్న

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మంగళవారం మున్సి పల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో జిల్లా జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట ఏజీపీ ఉప్పు రాజు, 3వ వార్డు కౌన్సిలర్ మోలుగురి కమల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు.

# బిజెపి కార్యకర్తలపై దాడికి నిరసనగా చండూరు బంద్..





**జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా వైఫల్యం**

**ప్రధానకార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి**

చండూరు,మార్చి17,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ నాయకులు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ఆరోపించారు. చండూర్ మున్సిపాలిటీలో ఆదివారం బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా చండూరు పట్టణంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ప్రకారం గతంలో హెచ్చరించిన మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేశారన్నారు. ఈ దాడిని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరిగి ఉండవని అన్నారు. ఇది పథకం ప్రకారం బిజెపి కార్యకర్తలను హత్య చేయడానికి ప్లాన్ అని, మున్సిపల్ ఎలక్షన్లు జరిగి నెల రోజులు కాక ముందుకే చండూరులో గుండా రాజకీయాలు మొదలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని బిజెపి మంగళవారం బందు కార్యక్రమం చేపట్టినట్లు, దానికి అనుగుణంగా చండూరు మున్సిపాలిటీ ప్రజలు స్వచ్ఛందంగా బందు పాటించారని, దానికి భారతీయ జనతాపార్టీ తరఫున చండూరు మున్సిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. గతంలోనే కాంగ్రెస్ నాయకులు తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని, ఇప్పుడు పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలను హత్య చేయడానికి యత్నించారని ఆరోపించారు. పోలీసులు దాడికి పాల్పడిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయకుండాఅరెస్టు చేసినవారిని రాత్రికి రాత్రే వదిలిపెట్టారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లోనే కాంగ్రెస్‌పార్టీ నాయకులు గూండాల్లా వ్యవహరిస్తున్నారన్నారు. దాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి పాలనను గాలికి వదిలేసారన్నారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా వైఫల్యమయ్యాయని అన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న 16మందిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్‌లు కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ ,బొమ్మరబోయిన రాజు, మున్సిపల్ నాయకులు అన్నెపర్తి యాదగిరి, చామలపల్లి గ్రామ సర్పంచ్, బిజెపి మండల అధ్యక్షులు ముదిగొండ రామాంజనేయులు, బిజెపివైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, వంగూరి రాఖీ, బూతరాజు శ్రీహరి, బిజెపి రాష్ట్ర నాయకులు సోమ నర్సింహా, రంగారెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి, కోమటి వీరేశం, వరికుప్పల గిరి, బూతరాజు స్వామి, సోమ శంకర్, నకిరేకంటి లింగస్వామి, పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్, పాశం శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు

చింతపల్లి,మార్చి17,ప్రభాతవార్త :

సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని కేవీకె కంపాసాగర్ సైంటిస్ట్ రాములమ్మ పేర్కొన్నారు. చింతపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం అగ్రికల్చర్ టెక్నాలజీ మానేజ్మెంట్ ఏజెన్సీ వారి సహకారంతో రైతులకి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంపాసాగర్ సైంటిస్ట్ రాములమ్మ హాజరై రైతులకు నేచరల్ ఫార్మింగ్ యొక్క ఆవశ్యకత, ఉపయోగించే జీవన ఎరువులు, కషాయాలు తయారుచేసే విధానం వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతిఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని అప్పుడు తిండి గింజలు కూడా



దొరకడం కష్టమవుతుందని అన్నారు. భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడితే భూసారాన్ని కాపాడుకోవడంతోపాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పండించిన పంట ఉత్పత్తులను భుజించడంవల్ల ఆరోగ్యాలు సైతం మెరుగుపడతాయని, ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క పౌరుడు ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని ఇందుకు రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను తినడం వల్లనే ఈ అనారోగ్యాలు వస్తున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువులలో లభించే నల్లమట్టి, నట్టలతో తయారు చేసిన కంపోస్టు ఎరువులతో కలిపి రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం దేవరకొండ అపర్ణ, ఏవో శ్రవణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వేదికలో మహిళా సర్పంచ్ స్థానంలో భర్త..!

నర్మెట, మార్చి 17 ప్రభాతవార్త :

భార్య స్థానంలో భర్తను అధికార కార్యక్రమంలో కూర్చొబెట్టి మండలంలోని వెల్దండ రైతువేదికలో అధికారులు ప్రొటోకాల్ విస్మరించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నర్మెట మండలంలోని వెల్దండ గ్రామంలోని రైతువేదికలో వెల్దండ క్లస్టర్ ఫరిదిలోని వెల్దండ, అమ్మాపురం, కన్నెబోయినగూడెం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ కంతి ఆంజనేయులు, కన్నెబోయినగూడెం సర్పంచ్ బానోత్ రమేష్ పాల్గొన్నారు. అమ్మాపురం సర్పంచ్ బొలగాని రేఖ బదులుగా ఆమె భర్త బాపురాజును సభావేదికపైకి మండల అధికారులసాక్షిగా వేదికపైకి ఆహ్వానించారు. ప్రభుత్వం, మంత్రులు భార్యస్థానంలో భర్తలు పెత్తనం చెలాయించొద్దని చెబుతున్నా క్షేత్రస్థాయిలో వాటి అమలుకు నోచుకోవడం లేదనేది నిదర్శనంగా నిలుస్తుంది. ఇప్పటికైనా మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని మహిళా ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ :ఏవో

చండూరు,మార్చి17,ప్రభాతవార్త:

28-02-2026 నాటికి కొత్త పట్టాదార్ పాస్‌బుక్ పొందిన, డిజిటల్ సంతకం కలిగి ఉన్న రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని చండూరు మండల ఏవో చంద్రిక ఒక ప్రకటనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ గతంలో పాస్‌బుక్ పొందినప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులు రైతు భరోసాకోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకు రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జీరాక్స్‌లతోపాటు రైతు భరోసా దరఖాస్తు ఫారంనింపి ఆయా గ్రామాలలో గల రైతు వేదికల వద్ద ఏఈఓలకు అందజేయాలని కోరారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

**వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి**

చింతపల్లి,మార్చి17,ప్రభాతవార్త:



యాసంగి 2025-26 రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలని చింతపల్లి మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేస్తూ 28.02.2026 తేదీ వరకు కొత్తగా పట్టా పాస్‌బుక్ పొందిన డిజిటల్ సైన్ అయిన రైతులు, అలాగే ఇప్పటివరకు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను రైతు భరోసా దరఖాస్తు ఫారానికి జతపరచి తమ గ్రామ వ్యవసాయ విస్తరణాధికారికి సమర్పించాలని తెలిపారు. అలాగే బ్యాంక్ ఖాతా వివరాల్లో మార్పులు చేయాలనుకునే రైతులు వెంటనే తమ గ్రామ ఏఈఓను సంప్రదించి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే రైతు భరోసా లబ్ధి పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని

స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం రైతులు తమ గ్రామ ఏఈఓ లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆమె ప్రకటనలో కోరారు.

## ఎస్టి హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జనగామ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె మెనూ, స్టాక్ రిజిస్టర్ తో పాటు కిచెన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ ను వివరాలడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన ప్రతి ఒక్కటి అందించాలని, ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, షామీర్పేట గ్రామ సర్పంచ్ గణిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని

**అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి లేఖరాయాలని వినతి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆర్‌బీఐ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కరెన్సీపై అంబేద్కర్ ఫోటోముద్రించాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి లేఖరాయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కి కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ హైదరాబాద్ మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఈ దేశంలో బ్యాంకుల ఏర్పాటుకు కృషి చేసింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన ఫోటోను కరెన్సీపై ముద్రించాలని డిమాండ్ చేయగా తెలంగాణ సంక్షేమశాఖ మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ న్యాయమైన డిమాండ్ సాధనలో భాగస్వామ్యంగా చెబుతామనిహామీ ఇచ్చారు.

## అసంపూర్తి నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనానికి నిధులు కేటాయించాలి

హుజూర్ నగర్ రూరల్,మార్చి 17 , ప్రభాతవార్త :



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో అసంపూర్తి గా నిలిచిపోయి ఉన్న హైస్కూల్ భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బూరుగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ కోరారు. మంగళవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకం ఫేజ్ 2 లో పనులు ప్రారంభించి స్లాబ్ వరకు పనులు చేపట్టి పూర్తి చేయకుండానే మద్యలోనే వదిలేసారని ,పనులు పూర్తికాకపోవడంతో అప్పటి నుంచి నిరుపయోగంగా ఉన్నదని కలెక్టర్ కు విన్నవించారు. స్కూల్ భవనం అసంపూర్తిగా ఉండటం రక్షణ గోడలు లేకపోవడంతో స్కూల్ విద్యార్థులు ఆడుకుంటూ భవనం పైకి ఎక్కి క్రింద పడి గాయాలు అయ్యాయని వివరించారు. గ్రామంలోని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని స్కూల్ భవనం పూర్తి చేయడానికి నిధులు మంజూరీ చేసి సహకరించాలని వినతి పత్రంలో కోరారు. వారి వెంట గ్రామస్తులు పాల్గొన్నారు .

## ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ తాళ్లూరి జన్మదిన సంబరాలు

నేరేడుచర్ల మార్చి 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మాజీ వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఫ్రూట్ కట్ చేసి పూలమాలలతో శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు, అనంతరం తాళ్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం స్థానంలో వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న వాసవి మాత దేవాలయానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారు గుండ్ల వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, ఊటుకూరి నటరాజ్, ఉప్పల పుల్లయ్య, తడక మల్ల పరమేశం, గుండా సత్యనారాయణ, నీలా శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి అశోక్, జూలూరి అశోక్, గుంటూరు శ్రీనివాస్, మురారిశెట్టి రమేష్, తాళ్లూరు శ్రీనివాస్, పారేపల్లి అశోక్, రాచకొండ రవి, చందా కిషన్, రామారావు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 17, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు హై స్కూల్ లో మంగళవారం మండల విద్యాధికారి సైదా నాయక్, పా ఠశాల జి హెచ్ ఎం బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి ల పర్యవేక్షణలో విద్యార్థులకు మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ నిర్వ హించారు. ఈ సెలెక్షన్స్ లో 22మంది బాలురు 18 మంది బాలికలు పాల్గొనగా మంచి ప్రతి భ కనబర్చిన 10 మంది బాలురు 10 మంది బాలికలను జిల్లా స్థాయికు ఎంపిక చేసారు. ఈ కార్య క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దేవిశెట్టి రవి, వల్లపుదాసు మైసయ్య గౌడ్, చక్కర రవీందర్ రెడ్డి లు పాల్గొన్నా రు.

## జీపీ కార్మికుల వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలి

హుజూర్ నగర్ క్రైమ్,మార్చి 17 , ప్రభాతవార్త :

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెలుతున్న కార్మికులను అరెస్టు చేయడం అన్యాయమని హుజూర్ నగర్ మండల జీపీ కార్మికుల అద్యక్షుడు షైక్ హసాన్ మియా అన్నారు . గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్లో ఇందిరాపార్కులో నిర్వహిస్తున్న ధర్నా కు తరలివెళుతున్న జీపీ కార్మికుల ను పోలీసులు



ముందస్తు అరెస్టు చేసి హుజూర్ నగర్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికుల వేతనాల కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని , సర్పంచులు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో జీవో ఇవ్వాలని కోరారు .అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు . కొంత సేపటి తరువాత స్వంత పూచీ కత్తు పై పోలీసులు వారిని విడుదల చేశారు .కలగొట్ల వెంకటరెడ్డి , సురభి వెంకటేశ్వర్లు ,కస్తాల నాగరాజు , వీరారెడ్డి , శ్రీను ,రత్నం , సత్యనారాయణ , ఎన్ మరియమ్మ , సరిత తదితరులు అరెస్టు అయినవారిలో ఉన్నారు .

## సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా జంజీరాల శ్రీనివాస్ నియామకం

నల్గొండ రూరల్ ఫిబ్రవరి 17,

ప్రభాతవార్త:



నల్గొండ జిల్లా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన జంజీరాల శ్రీనివాస్ ను నియమించినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 14,15 తేదీల్లో నల్గొండ పట్టణంలోని పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా సిఐటియు 13వ మహాసభలో జంజీరాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా తెలిపారు. వారు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, పార్టీ సూచనల మేరకు పిలుపునిచ్చిన కార్యక్రమాలను చిత్తశుద్ధితో క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలిపారు.

## తెలంగాణా గ్రామీణ బ్యాంక్ 24తాదారులకు ప్రమాద భీమా చెక్కుల పంపిణీ



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 17** ఖాతాదారులకు వినిత తెలంగాణా గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సేవలతో పాటు సామాజిక భద్రతా పథకాలు అందజేస్తున్నామని బ్యాంక్ రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ తెలిపారు. మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన. పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శీతీ| బ్బింది. ప్రమాద భీమా పథకంగ చేరి ప్రమాదవశాత్తు మరణించిన ఖాతాదారుల కుటుంబాలకు చెక్కులు అందజేసారు. శ్రీ కామ్ము యాదయ, 36 బ్బీట్ల ఇన్సు రెన్స్ పథడులం చేరి ప్రమాదవశాత్తు మృతి చెందగా, అతని కుటుం బానికి రూ. 20 లక్షల చెక్కును అందజేసారం . ఈ సందర్భంగా రీజనల్ మనదుర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా మెబైల్ బ్యాంకింగ్, ఇంచెంగా బన్సి ంకింగ్, రైతులకు పంటరుణాలు, మువరకు మరియు మహిళలకు స్వమం ఉపాధి రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రమద భీమా ప్రభులు దిద అండగా నిలుస్తీపాయిని వీటిని అందలూ సర్వనియోగ పరుచికోవలసితి గా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచే చిరబోయిన నవ్య రాజు, సెర్ప్ ఐకెపి ఎపిఎం జీడికల్లు,, బ్యాంక్ మేనోదర్ నరేంద్ర, ధోల్డ్ ఆఫీసర్ రవి కానిషినిలో మన్న, సిబ్బంది నవీన్, ఇరాదారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

: జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్



**నల్లగొండ, మార్చి 17, ప్రభాతవార్త :** మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలను టీకాలను సకాలంలో మారుమూల గ్రామాల్లో ఉన్న పశువులకు వేయాలని అన్నారు. ప్రస్తుతం ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఆత్మీయంగా సత్కరించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ సుజాత ట్రెజరర్ నాగరాజు సభ్యులు అనిత లక్ష్మణరావు సైదులు నాయక్ జీవన్ ఎల్లేష్ నవీన్ అనిత లక్ష్మణరావు నిర్మల శ్రావ్య జ్యోతి లత రాధిక శివ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## స్వయం నోడల్ అధికారిగా డా ఎం తిరుమల నియామకం.

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 17

ఆన్లైన్ విధానములో దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న వివిధ కోర్సుల ఆన్లైన్ వేదిక మూక్స్ స్వయం ఎం జి యు నోడల్ అధికారిగా డా ఎమ్ తిరుమల ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులకు వివిధ విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను తెలియపరచడం, ఎంజియూ అధ్యాపకులు ద్వారా కొత్త కోర్సుల రూపకల్పనకు కృషి చేయనున్నట్లు నోడల్ అధికారి డా తిరుమల తెలిపారు. వారి నియామకం పట్ల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## శాస్త్రీయ పంచాంగ ఆవిష్కరణ..

శ్రీ పరాభవ నామసంవత్సరానికి మార్గదర్శకం

**నార్కెట్పల్లి, ప్రభాతవార్త మార్చి 17** శ్రీ పరాభవ నామసంవత్సరానికి సంబంధించిన శాస్త్రీయ పంచాంగాన్ని నార్కెట్పల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఉమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నార్కెట్పల్లిలోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం ఘనంగా జరిగింది. నల్లగొండ జిల్లా మునుగోడు వాస్తవ్యులు, పంచాంగ సిద్ధాంతకర్త డాక్టర్ మునగాల యాదగిరాచార్యులు రచించిన ఈ పంచాంగం వ్యాపార, ఉద్యోగ, వివాహ మరియు ఇతర శుభకార్యాలకు ముహూర్తాల నిర్ణయంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీడీవో ఉమేష్ తెలిపారు. గ్రహచార ఫలాలు, శుభాశుభ కాలాలు, వాస్తు శాస్త్ర విశేషాలు, గ్రహదోషాలు మరియు వాటి పరిహారాలను సమగ్రంగా అందించిన ఈ పంచాంగం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాంగ రచయిత డాక్టర్ యాదగిరాచార్యుల కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నార్కెట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జారిపోతుల భరత్ కుమార్, దేవాలయ వ్యవస్థాపకులు పెండోట సోము, మొర్సుగూడెం గ్రామ శివాలయ ప్రధాన అర్చకులు నాగార్జున,సత్యనారాయణ శర్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లి ఉపాధ్యాయురాలు మారోజు ఉమా, దేవాలయ అర్చకులు ఉత్తరపల్లి అనంత ఆచార్యులు, కార్యవర్గ సభ్యులు గడగొజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా మారిన సర్పంచ్

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత మొద్దుల గూడెం అంగన్వాడీ కేంద్రం లో టీచర్ గా మారారు. వివరాల్లోకి వెళితే మంగళ వారం సర్పంచ్ భూక్య సుమలత ముద్దుల గూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న విధానం పిల్లలకు పోషకాహారం హాజరవుతున్న విద్యార్థులు సంఖ్య హాజరు వంట చేస్తున్న విధానాన్ని ఆయాను టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో ముచ్చటించి అంగన్వాడీ విద్యార్థులకు ఒనమాలను బోధించారు అదేవిధంగా అంగనవాడి ఆయాకు అంగన్వాడి టీచర్ కు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు ప్రభుత్వం అందించే పోషకాహారంతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు బాలింతలకు కౌమార బాలికలకు చేరాలని అన్నారు. విద్యార్థుల ప్రగతి బాగుందని టీచర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తుడుసు కుమార్ ,తండా రవి , కొండయ్య, రతన్ , లక్ష్మీనారాయణ ,దార్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా వెళ్లాలి... క్షేమంగా రావాలి

**ఎర్రయ్య సెకండ్ ఎస్.ఐ.పసర పోలీస్ స్టేషన్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువత మరియు విద్యార్థులు మత్తు పానీయాలకు బానిస కావొద్దు మనము ఇంటి నుంచి ప్రయాణించింది మొదలు ఇంటికి చేరేవరకు క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలని, పసర పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ ఐ ఎర్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సంత సందర్భంగా వచ్చిన ప్రజానీకానికి ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలను హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. డ్రైవింగ్ చిన్న పల్లలను ప్రోత్సహించవద్దని, ప్రమాదాలు జరిగితే ఇరువురు నష్టపోతారని, పలు ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. ఈ విధంగా మన కుటుంబంలోని యువత గాని విద్యార్థులు కానీ మద్యం మత్తు పానీయాల బారిన పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వీలైనంతవరకు పోలీసు శాఖ ఆధ్వర్యం లో అవగాహన కల్పిస్తున్నామని, విస్తరించకుండా శక్తి వంచన లేకుండా అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామని, లో భాగంగా మీరు కూడా భాగ స్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కాంతారావు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీపతి, కానిస్టేబుల్ శ్రీను, పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

ఆత్మ చైర్మన్ కర్ల అరు



**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 17:** వ్యవసాయ రంగ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆత్మ చైర్మన్ కర్ల అరుణ అన్నారు .స్థానికరైతు వేదిక లో ఏడు మండలాల వ్యవసాయ శాఖా అధికారులతో సమీక్ష సమా వేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ రైతు ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతులకు చేరే విధంగా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు..వాతావరణ మార్పు లపై ముందస్తు చర్యలు సూచనలను రైతుల కు తెలియజేయాలన్నారు.విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు ,ఆత్మ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ప్యాకర్ పాషా ఇకలేరు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని పసర పోస్ట్ ఆఫీస్ లో ప్యాకర్ గా పనిచేస్తున్న, ఎండి సాధిక్ పాషా అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సాదికి పాషా గత 35 సంవత్సరాల పైబడి పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్నారు. పసర గ్రామంలో నివాసం ఉంటూ మండలంలోని ప్రతి ఒక్కరికి పాషా సుపరిచితులు. పాషా మరణ వార్త విని, అభిమానులు మిత్రులు ప్రజలు విస్మయం చెందారు. నిన్న మొన్నటి వరకు తమతో కలిసి పనిచేస్తూ, కళ్ళముందే కనిపించిన పాషా ఒక్కసారిగా చనిపోయారు అన్న వార్తను స్థానికులుజీర్ణించుకోలేకపోయారు. ప్రతి రంజాన్ పండుగకు తన సోదరులత కలిసి ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు. ఈ రంజాన్ పండుగకు పాష లేరన్న వాస్తవాన్ని నమ్మలేకపోతున్నామని ప్రజలు అశ్రునయనాలతో తెలిపారు. బుధవారం పసర గ్రామంలో పాష అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.. సర్పంచిగా నెరవేర్చారు

**6వ వార్డులోని మస్జీద్ వద్ద సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ ఆవుల సునీతయాదయ్య మైనారిటీలకు ఇచ్చిన హామీని నెరవేర్చి అభినందనలు అందుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను సర్పంచిగా గెలిపిస్తే 6వ వార్డులోని మస్జీద్ వద్ద సీసీ రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సర్పంచిగా గెలిచిన ఆమె మంగళవారం మస్జీద్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టడమే మా ప్రధాన కర్తవ్యము అని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహాకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోనిక, వార్డు సభ్యురాలు ఆవుల సోని నాయకులు మత్స్యగిరి, నాగవాచారి, లింగస్వామి, లింగం, మైనారిటీ సోదరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎలికట్టె-వెంబావి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఎలికట్టె నుండి వెంబావి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఎలికట్టె-వెంబావి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండకింది అశోక్ రెడ్డి, కొండకింది వెంకటరెడ్డి, గోపగోని వెంకన్న, జహంగీర్, ఉయ్యాల వెంకటయ్య, కొండా సత్తయ్య, ఉయ్యాల క్రిష్టయ్య, కొండకింది ఇంద్రారెడ్డి, ఉయ్యాల నవీన్ పాల్గొన్నారు.

# బోయగుబ్బలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రోడ్ల శుభ్రత చర్యలు

**రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగింపు**



**చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్ల వెంట శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ రేగులగడ్డ స్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న ముళ్ల పొదలను మంగళవారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షిత రవాణా కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై పెరిగిన మొక్కలు ప్రమాదాలకు దారితీసే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్తగా తొలగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైష్ణవి, అంతటి లింగస్వామి, కొండె ముత్యాలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇఫ్తార్ కిట్‌ల అందజేత

చిట్యాల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కైసర్ సభిహా, హిందీ ఉపాధ్యాయుడు ఎండీ వాహిద్‌కు మంగళవారం సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ కోసం ఖర్జూరాలు, పండ్లతో కూడిన ఇఫ్తార్ కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర సహనం, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, నర్సయ్య, లీలావతి, వెంకన్న పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కట్టంగూర్,మార్చి 17, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, స్థానిక ఈదులూర్ బస్ స్టాప్ వద్ద ఆటో డ్రైవర్లకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఎమ్మెస్సార్ స్విమ్మింగ్ పూల్ యజమాని మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు, రోగులకు, ఆటో డ్రైవర్లకు, పేద ప్రజలకు సుమారు 240 మందికి భోజన వసతి కల్పించడం జరిగిం దని తెలిపారు. సమాజసేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, బసవోజు వినోద్ కుమార్, సభ్యులు గోషిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, ఆకవరం బ్రహ్మాచారి, మన్నెం అంజయ్య, జెల్ల అశోక్, వైద్య సిబ్బంది ఉన్నారు